18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 12 నవంబర్ 2024 | పేజీలు 16









## అపర భగీరథుడు అన్న అమిలినేని..

ఎమ్మెల్యే శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారి మార్గదర్శకంలో
ప్రజాసేవలో యువనేత శ్రీ కుబేర యాదవ్

సంక్షేమ రథసారథి.. అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు **శ్రీ నారా చంద్రబాబునాయడు** సారధ్యంలో కరవుకు కానాచి అయిన కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని కోనసీమగా తీర్చిదిద్దేందుకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు **శ్రీ అమిలినేని సురేంద్రబాబు** గారు నడుం బిగించడం శుభ పరిణామం, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వరప్రదాయని అయిన కుందుర్పి బ్రాంచ్ కెనాల్, బైరవానితిప్ప బ్రాంచ్ కెనాల్ మొత్తం 93 కి.మీ.లలో 23 కి.మీ.లు 2018లో పూర్తికాగా మిగిలిన 70 కిలోమీటర్ల పొడవున కాల్వలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారి సహాయ సహకారాలతో తొవ్విస్తూ.. ఈ ప్రాంత ప్రజలకు శ్రీ అమిలినేని సురేంద్రబాబు అన్న అపర భగీరధులుగా నిలిచారు. కళ్యాణదుర్గం శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారు నియోజవర్గంలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యకమ్రాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అన్న శ్రీ అమిలినేని గారి స్పూర్తితో తెలుగుదేశం పార్టీ నాయకులు, **యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ కుబేర యాదవ్** సంకల్పించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సంక్షేమ పథకాలను అభివృద్ధి ఫలాలను అందించడమే లక్ష్యంగా ముందుకు కదులుతున్న శాసనసభ్యులు శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలు అందించే భాగ్యం కలగడం సంతోషదాయకం.



గౌ॥ శ్రీ అమిలినేని సురేంద్రబాబు గారు
శాసనసభ్యులు,
కళ్యాణదుర్గం నియోజకవర్గం



కుబేర్ యాదవ్
అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు,
కళ్యాణదుర్గం నియోజకవర్గం
తెలుగుదేశం పార్టీ నాయకులు

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మొట్ట మొదటి భారత విద్యాశాఖ మంత్రి స్వాతంత్ర్య సమర యోధులు అబుల్ కలాం ఆజాద్ జయంతినీ పురస్కరించుకొని గుంతకల్లులోని బి.టి.పక్కిరప్ప భవన్లో పట్టణ సి.పి.ఐ మైనారిటీ కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎండి గౌస్, పి.సి కుళ్లాయప్ప, ఎస్ బాషా, దౌలా, సమీర్, ఇర్ఫాన్, మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులను, పురుగు మందులను మాత్రమే అమ్మాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఫర్టిలైజర్ యజమానులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను రైతులకు అమ్మాలని, అధిక ధరలకు విక్రయాలు జరిపి రైతులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని గుత్తి ఏడిఏ వెంకట రాముడు హెచ్చరించారు. సోమవారము మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఏడిఏ వెంకటరాముడు గుంతకల్లు మండల వ్యవసాయ అధికారిని కె స్వాతి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కాశీ విశ్వేశ్వర ఫెర్టిలైజర్ షాప్ లో రికార్డ్ మెయింటైనెన్స్ సరిగా లేని కారణంగా రూ. 11,900లు విలువ గల ఎరువును అమ్మకాలను నిలుపుదల చేశారు. ఫర్టిలైజర్ అమ్మకాలకు ఆన్లైన్ అమ్మకాలకు తేడా రాకుండా చూసుకోవాలని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఇలాంటివి మళ్ళీ పునరావృతం అయితే యాజమానుల పై చట్ట రీత్య చర్యలు తీసుకుంటామన్నారు. అమ్మిన ప్రతి వస్తువుకు వినియోగదారుడికి కచ్చితంగా బిల్లులు ఇవ్వాలని,రైతులు కూడా కొనిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో లారీ దగ్ధం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదగవి గ్రామం 42వ జాతీయ ప్రధాన రహదారి వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా లారీ దగ్ధమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఉరవకొండ నుంచి కర్ణాటకలోని బళ్లారికి లోడు కోసం వెళ్తుండగా ప్రమాద ఘటన జరిగినట్లు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ తో లారీలో పొగలు, మంటలు చెడరేగడంతో డ్రైవర్ అప్రమత్తమయ్యారు. మంటలు గమనించిన వెంటనే డ్రైవర్ కిందికి దూకి తన ప్రాణాలు దక్కించుకున్నారు. సమీపంలోని ప్రయాణికులు ప్రమాద సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి తెలపడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. అప్పటికే లారీ పూర్తిగా అగ్నికి ఆహుతై పనికిరాకుండా పోయిందని, దాదాపు రూ. 15లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శభాష్ బద్దే నాయక్ మాస్టారు

### పసి ప్రాణానికి ప్రాణం పోసి ప్రాణ దాతగా నిలిచిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్



శెట్టూరు, మేజర్ న్యూస్ : దేవుడు ఎక్కడో దేవాలయాల్లో కాదు మన మధ్యనే ఉంటాడు అన్నది సత్యం. అది కూడా మనిషి రూపంలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ రూపంలో నెలలు నిండిన గర్భిణీ కు ఆర్థిక సాయం చేసి ఆ పసిప్రాణాలను కాపాడి ప్రాణ దాతగా మారాడు. వివరాల్లోకెళ్తే... శెట్టూరు మండలానికి చెందిన ఓ మహిళ గర్భంలో కవల పిల్లలు ఉన్నారని, కాని ఇద్దరు బేబీలలో ఓ బేబీ మాత్రమే ప్రాణంతో ఉన్నారని డాక్టర్లు సూచించారు. గర్భిణీ నొప్పులతో బాధపడుతూ మందులకు కూడా డబ్బులు లేవని ఉద్దేశ్యంతో ఆసుపత్రికి రాకుండా ఇంట్లోనే బాధపడుతూ ఉంది. అర్ధరాత్రి గ్రామ యువకులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కు సమాచారం ఇవ్వగా 108 సమాచారం ఇచ్చి సకాలంలో ఆర్‌డిటి ఆసుపత్రిలో చేర్పించి, స్కానింగ్ లు, వైద్య పరీక్షలు చేయించి మరో బిడ్డకు ప్రాణం పోశారు. మందులకు ట్రస్ట్ కార్యదర్శి హరీష్ రూ. 5000లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## అక్రమ ఇసుక తరలిపోకుండా చర్యలు చేపట్టిన శింగనమల పోలీసులు



శింగనమల,మేజర్ న్యూస్ : గత మూడు రోజుల క్రితం నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ ప్రచురించిన మూడు పువ్వులు ఆరుకాయలాగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణా ,చోద్యం చూస్తున్న అధికారులు,హిటాచీ పెట్టు టిప్పర్ కు ఇసుక కొట్టు,అబ్బా ఎవరు చూడలేదులేబ్బా అంతా రైట్ రైట్ అనే వార్తకు శింగనమల మండల అధికారులు, పోలీస్ అధికారులు స్పందించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ టిప్పర్ ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలియజేశారు. శింగనమల ఎస్సై శరత్ చంద్ర అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవని పత్రికా ప్రకటన విడుదల చేశారు. అనంతరం సోమవారం అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శింగనమల మండలంలోని చీలేపల్లి,జలాలపురం వంకలు నుంచి అక్రమంగా ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీస్ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శరత్ చంద్ర మాట్లాడుతూ మండల పరిధిలో హిటాచీలు,జేసీబీలు, టిప్పర్ల వంటి భారీ వాహనాల సహాయంతో అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మీడియా మరియు సోషల్ మీడియాలలో అక్రమ ఇసుక తరలిస్తున్నారనే వార్తలు రావడంతో జూలాకాలువ,పెద్దజలాలపురం, చీలేపల్లి వద్ద వున్న వాగులు,వంకలు,నదుల పరివాహక ప్రాంతంలో పోలీసులతో గస్తీ ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రతి పనికి వీఆర్వో లేనా?

### పని ఒత్తిడితో సతమవుతమవుతున్నాం

### ఇతర డిపార్ట్మెంట్ పని నుండి మీనహాయించండి - వీఆర్వోల ఆవేదన



కనేకల్లు, మేజర్ న్యూస్ : వీఆర్వోలు అంటే ఎందుకు అంత అలుసు రెవిన్యూ పనులుకు కాకుండా ఇతర డిపార్టుమెంటు పనులకు కూడా వాడుకుంటూ రాత్రి పగలు లేకుండా పని ఒత్తిడితో సతమతమవుతున్నామని ఇతర డిపార్ట్మెంట్ పనుల నుండి మాకు విముక్తి పించాలని జిల్లా వీఆర్వోల సంఘం ఉపాధ్యక్షులు పవన్ కుమార్ ఇతర విఆర్ఓలతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ ఫణి కుమార్ కు తమ ఆవేదన విన్నవించి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వీఆర్వోలు మాట్లాడుతూ రెవెన్యూ విఆర్వోలైన మా డిపార్ట్మెంట్ పనులు తో పాటు ఇతర డిపార్ట్మెంట్ పనులు మాకు అప్పగించడం వలన రాత్రి పగలు అనక డ్యూటీ లో ఉండడం వలన మేము మా కుటుంబంతో పిల్లలతో గడపలేకపోతున్నాం మాకు పని ఒత్తిడి వలన అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారన్నారు. గ్రామ రెవిన్యూ అధికారులు ఆయన మాకు గ్రామస్థాయిలో ప్రస్తుతం నీటి సంఘం ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్టు తయారు చేయడం, మరోపక్క రి సర్వే రెవెన్యూ సభలు, ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం, జనరల్ ఓటర్ లిస్ట్ డోర్ టు డోర్ సర్వే, శని ఆదివారము రోజుల్లో స్పెషల్ క్యాంపులు, బిఎల్ఓ విధులు మూటేషన్స్, పెన్షన్ కంపెనీలో కూడా సచివాలయ సిబ్బందితో పాటు వీఆర్వోలను కూడా ఉదయం 5గంటలకు పంపిణీలో పాల్గొనడం జరుగుతుంది అన్నారు. రెవిన్యూ విధుల్లో భాగంగా క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు ఎఫ్ఎంసీలు కోర్టు వాయిదాలు నేటి తీరువా డిమాండ్ తయారు చేయుట ప్రస్తుత విఆర్వోలు అనేక రకముల వీధులలో సతమౌతమవుతుంటే ఇప్పుడు కొత్తగా సిల్క్ డెవలప్మెంట్ సర్వే చేయి కొరకు ఇతర డిపార్ట్మెంట్లు వారి పనులకు కూడా విఆర్వోలు రేవు నీకు సంబంధించిన పనులకు మమ్ము భాగస్వామి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరచారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ విఆర్వోలు మాత్రమే అన్ని డిపార్ట్మెంట్ పనులకు వాడుకుంటున్నారు కానీ రెవెన్యూ పనులు చేయుటకు ఎవరు ఏ డిపార్ట్మెంట్ వారు రావడం లేదు ఏమిటి విడ్డూరమన్నారు. సచివాలయాల్లో ప్రత్యేక కంప్యూటర్ కానీ స్టేషనరీ గాని లేక సొంత డబ్బుతో మా ఉన్నతాధికారులు చెప్పిన పని ఎంత కష్టమైనా రాత్రి పగలు తేడా లేకుండా సెలవు రోజుల్లో కూడా ప్రయోని పనులు చేస్తున్నామన్నారు. ఇవి కాక పంచాయతీకి సంబంధించిన ఇతరత్రా విధులు మున్సిపాలిటీలో హౌస్ టాక్స్ వసూలు చేయాలని అధికారులు సిబ్బందికి గురి చేస్తున్నారన్నారు. వీఆర్వోలు వేరే డిపార్ట్మెంట్ లకు వినియోగించరాదని సర్కిల్ నెంబర్ ఆర్ఇఓ 02 34021/14/2022 ప్రకారం వీఆర్వోలకు ఇతర పనులకు అప్పగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. పై అధికారులు వీఆర్వోలను దృష్టిలో ఉంచుకొని తెర డిపార్ట్మెంట్ విధులకు అప్పగించరాదని విజ్ఞప్తి చేశారు.




## ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం పాతూరు మౌలానా అబుల్ కలాం ఆజాద్ మున్సిపల్ పాఠశాలలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు,భారతరత్న ,తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి షేక్ చాందిని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయరాలు నసీమా పాల్గొని మాట్లాడుతూ.. భారతదేశ తొలి విద్య శాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం జయంతిని స్మరించుకొని మా పాఠశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎంతోమంది గురువులు ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ నేటితరం విద్యార్థులను ఉత్తమ విద్య విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు పాత్రను పోషిస్తున్నారు .అదేవిధంగా ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ వారు పాఠశాల విద్యార్థులకు విద్య సామాగ్రిని అందజేయడం గొప్ప విషయమని కొనియాడారు. కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి షేక్ చాందిని, సహాయ కార్యదర్శి జి ప్రసిల్లా, కార్యవర్గ సభ్యుడు కే మహేంద్ర, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్ కే దివ్య తేజ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామేశ్వరుని ఆలయంలో కార్తీక సోమవారం పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం రెండవ సోమవారం స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. హిందూమతంలో కార్తీక మాసం ప్రత్యేకమైనది. సాక్షాత్తు భగవంతుడు శివునికి పరమ పవిత్రమైన మాసం ఇది. ఈ నెలలో సోమవారం నాడు ఉపవాసం ఉండి భగవంతుని పూజించి దానధర్మాలు చేసిన వారికి పాపాల నుంచి విముక్తి లభించడమే కాకుండా మోక్షం లభిస్తుందని అంటారు. కార్తీక సోమవారం శివాలయలను దర్శించడం చాలా మంచిది. శ్రీ రామేశ్వర ఆలయంలో సోమవారం ఉదయం నుంచి పురోహితులు స్వామివారి మూల విరాట్ కు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారికి పూలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్తీక మాస రెండవ సోమవారం కావడంతో దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదం అందించడం జరిగింది.

## సైడు కాలువ పనులు ప్రారంభం



కూడేరు, మేజర్ న్యూస్ : పయ్యావుల శ్రీనివాసులు మరియు మన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ ఆదేశాల మేరకు కూడేరు గ్రామం నందు సోమవారం సైడు కాలువ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, గొల్ల వెంకటేష్, ఎడమల ధనుంజయ, చిన్న ఈశ్వరయ్య, అంకె భీమన్న, ముట్టాల అక్కలప్ప, మరియు కాంట్రాక్టర్ వెంకటప్ప పాల్గొన్నారు.

# గంగవరం గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**పాల్గొన్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : గంగవరం గ్రామంలో వాల్మీకి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు వాల్మీకి సోదరులులతో పార్లమెంట్ సభ్యులు ముందుగా శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం పూలతో అలంకరించిన ట్రాక్టర్ వాహనంలో వాల్మీకి మహర్షి చిత్రపటం వుంచి, వాల్మీకి యువత, సోదరులు గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో యువకులు పాటలకు నృత్యం చేసుకుంటూ మేల తాళాలతో ఊరేగింపు లో పాల్గొన్నారు, వాల్మీకి సోదరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని అధికార పూర్వకంగా రాష్ట్రస్థాయిలో జరపాలని నిర్ణయించడం శుభ పరిణామం అన్నారు. భారతీయ సంస్కృతికి,జీవన విధానానికి మూలమైనటువంటిది రామాయణం అనీ, అలాంటి రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి పుట్టినరోజు జరుపుకుంటున్నామని, వాల్మీకి జయంతిని చారిత్రాత్మక సంఘటనగా కాకుండా ,ఆయన మనకు అందించినటువంటి విలువలను, బోధనలను, జ్ఞానాన్ని మనం స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు, రామాయణంలో వాల్మీకి మహర్షి రచించిన పాత్రలన్నీ మానవ జీవితాలకు దగ్గరగా ఉంటూ ఆదర్శవంతంగా జీవించేందుకు మార్గం చూపుతోందన్నారు. వచ్చిన వాల్మీకి సోదరులందరికీ భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, వాల్మీకి పెద్దలు, సోదరులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యవల్ల ఉజ్వల భవిష్యత్తు సాధ్యం..

**జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: భారతరత్న, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబు ల్ కలాం ఆజాద్ జీవితం ఎంతో ఆదర్శనీయమైనదని, వారి కలలను సాకారం చేయుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్. చేతన్ పిలుపుని చ్చారు. సోమవారం పుట్టపర్తి లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా నిర్వహించిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం మరియు జాతీయ విద్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆజాద్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి మౌలానా ఆజాద్ చేసిన సేవలను గుర్తించి ఆయన జయంతి రోజున కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా మైనార్టీ సంక్షేమం, జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేశ తొలి విద్య శాఖ మంత్రిగా 11 సంవత్సరాల పాటు విద్యా రంగానికి ఎనలేని కృషి చేశారని, విద్యా వికాసం కోసం ఆయన విద్యా మంత్రిగా కొనసాగిన కాలంలో పాఠశాల విద్యను ఎంతో గుణాత్మకంగా మార్పు చేసి వృత్తి విద్యను, క్రీడా విద్యను ప్రోత్సహించారని అలాగే విజ్ఞాన విహార యాత్రలను తప్పనిసరిగా ఉండాలని మౌలానా ఆజాద్ సూచించారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిం మైనార్టీల కోసం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 10 తరగతి వరకు మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు కిట్స్ ,యూనిఫామ్, నోటు పుస్తకాలు, బ్యాగులు, డిక్షనరీలు, తదితర వాటిని ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారిని మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలలో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఉర్దూ భాషాభివృద్ధికి సమాజ సేవకు కృషి చేసిన పలువురికి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, ఎస్ఎస్సి ఏవో అబ్దుల్ మాలిక్, మైనారిటీ సంక్షేమ శాఖ వార్డెన్ రఫీ, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు పర్వీన్ భాను, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 13వ కలెక్టరేట్లో మెగా బ్యాంక్ లోన్ మేళా : ఎల్డీఎం నర్సింగరావు

అనంతపురం మేజర్ న్యూస్ : ఈనెల 13వ తేదీన కలెక్టరేట్లో మెగా బ్యాంక్ లోన్ మేళా – 2024 కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎల్డీఎం నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈనెల 13వ తేదీన బుధవారం ఉదయం 10 గంటల నుంచి మెగా బ్యాంక్ లోన్ మేళా – 2024 (బ్యాంకు రుణ వితరణ కార్యక్రమం) కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాల్గొంటారన్నారు. అలాగే అన్ని బ్యాంకుల అధికారులు, డిఐసి, చేనేత, ఉద్యాన శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా స్టాండ్ అప్ ఇండియా పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎంఈజిపి), చేనేత ముద్ర పథకం (ముద్రా స్కీమ్), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎంఈ), తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణ వితరణ ఎలా పొందాలి, రుణాల మంజూరు కొరకు కావలసిన పత్రాల జాబితా గురించి వివరాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్డీఎం కోరారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుందాం

**జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : భారత దేశానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అందించిన సేవలు, ఆశయాలను స్ఫు ర్తిగా చేసుకుందామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ కొనియా డారు. దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్క రించుకు ని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయ న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ స్వాతంత్ర్య సమర యోధుడుగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలా నా అబుల్ కలాం ఆజాద్ విశిష్ట సేవలు అందించారన్నారు. విద్యా శాఖ మంత్రి గా పదవీ బాధ్యతలుచేపట్టి ఆయన విద్యా సంస్కరణలకు అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. ఎన్నో విద్యాలయాలు తీసుకువచ్చి దేశంలో విద్యా రంగం అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఆయన చేసిన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఆ మహనీయుని పేరిట పలు విద్యాసంస్థలు కూడా ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినం సందర్భంగా నవంబరు 11 ను జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు ఇచ్చిన గౌరవానికి నిదర్శనన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను కొనసాగిం చడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అవుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణ మూర్తి, ఇలియాస్ బాషా (ఏ.ఆర్) సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, హరినాథ్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ రెడ్డెప్పరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, బి సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ లు మగ్బూల్, ముస్తఫా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారా యణ, పలువురు సివిల్ , ఏ ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాప్రదాత డాక్టర్ వికే సుధీర్ రెడ్డి వర్ధంతి



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రముఖ విద్యావేత్త గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు స్వర్గీయ సుధీర్ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమా న్ని మండలంలో సోమవారం నిర్వహించారు. మండలంలో అన్ని విలువల బడుల విద్యార్థులు ఆధ్వర్యంలో సోమవారం సాయంకాలం సుధీర్ రెడ్డి చిత్రపటంపై పూలమాలలు ఉంచి విద్యార్థులు నివాళులర్పించారు. ఎనుములదొడ్డి విలువల బడిలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ రఘువీరా మాట్లాడుతూ ప్రముఖవిద్యా ప్రదాత గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు దివంగత డాక్టర్ వికే సుధీర్ రెడ్డి కరువుకు కేరాఫ్ గా మారిన అనంతపురం జిల్లాలో జిల్లా తన విద్యా సంస్థ ద్వారా వేలాది మంది ఉద్యోగులని దేశానికి అందించారని, అన్నారు. ఆయన మరణ అనంతరం వారి కుటుంబ సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిచడం ఆనందం అని, అందులో భాగంగానే గ్రామీణ ప్రాంత విద్యార్థుల కు విద్యార్థి దశ నుండే సేవాభావం, మంచి విలువలను అందించాలన్న లక్ష్యంతో రెండు విలువల బడులకు సుధీర్ రెడ్డి కుటుంబం సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విలువలబడి ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రబీ టమోటాకు వాతావరణ బీమా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం డివిజన్ నందు రబీలో టమాట పంటను సాగు చేస్తున్న రైతులకు వాతావరణ బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు కళ్యాణదుర్గం ఉద్యనాధికారి కృష్ణ తేజ తెలిపారు. బెలుగుప్ప మండలంలోటమాట పంట సాగు చేసే రైతులు ఈ క్రాప్ నమోదు తో పాటు ఎకరాకు రూ.1600లు ప్రకారం డిసెంబర్ 15 లోపల చెల్లిస్తే, పంట నష్టపోతే ఎకరాకు రూ.32000లు పొందవచ్చని ఉద్యాన అధికారి తెలిపారు. టమోటా పంట సాగుకు బ్యాంకు రుణం తీసుకునే రైతులు ఆయా బ్యాంకులో ప్రీమియం చెల్లించాలన్నారు. పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతు సేవ కేంద్రంలో భూమి 1బి, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పంట ధ్రువీకరణ పత్రాలను అందించి, ప్రీమియం చెల్లించవచ్చు అన్నారు. మరిన్ని వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణ సాగర్ నెంబర్ 9912275799 సంప్రదించాలని తెలిపారు.

## ఉరవకొండ అర్బన్ ఎస్సైగా జనార్ధన్ నాయుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ అర్బన్ ఎస్సైగా జనార్దన్ నాయుడు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. అమరావతి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై జనార్దన్ నాయుడుకి స్థానిక పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు విధులు నిర్వర్తిస్తానన్నారు. మండలంలో ఆ సాంఘిక కార్యక్రమాలను సహించేది లేదని అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. పట్టణ కూడలి గడియార స్తంభం తో పాటు ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటానని తెలిపారు. చోరీలు, దొంగతనాల పట్ల ప్రత్యేక కార్యాచరణ, నిఘాతో సిబ్బందిని అప్రమత్తం చేస్తామని వెల్లడించారు. బాధితుల పక్షాన సేవలందించి, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎస్సై జనార్దన్ నాయుడు తెలిపారు.

## రబీ సీజన్ రాయితీ వేరుశనగ పంపిణీ

**- మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్**



కూడేరు, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు 13వ తేదీ నుండి 2024 – 25 సంవత్సరం సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రాయితీ వేరుశనగ పంపిణీ ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జయ కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. కూడేరు మండలంలోని రైతులు గ్రామాల పంచాయతీలోని రైతు సేవా కేంద్రాలలో బుదవారం నుండి రాయితీ వేరుశెనగ రిజిస్ట్రేషన్, చేపడుతున్నట్లు తెలియజేశారు. చేసుకున్న రైతులకు పంపిణీ జరుగుతుంది. కావాల్సిన రైతులు తమ గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది తో రైతు ఆధార్ కార్డ్ ఫోటో స్టార్ట్, కరెంట్ రసీదు, రైతు పట్టాపాస్ పుస్తకాలు అందజేసి రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా రైతులకు తెలియజేశారు. అర్ధ ఎకరాకు 30 కేజీల ఒక బ్యాగు ఒక ఎకరా ఉన్న రైతుకు మూడు బ్యాగులు అందజేయడం జరుగుతుందని, 30 కేజీలు సబ్సిడీ ఫోను 1728 రూపాయలు, మూడు బ్యాగులు ధర సబ్సిడీ పోను రూ.5184లు రైతు ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

## బడ్జెట్లో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పెద్దపీట

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని అనంతపురం రూరల్ మండలం రాచానుపల్లి టిడిపి నాయకులు ఎడపల్లి మంజు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల కాలంలోనే ఓ వైపు రాష్ట్రం అప్పుల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం ప్రజలపై బారాలు మోపకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా బడ్జెట్ రూపొందించడం మంచి పరిణామం అని కొనియాడారు. ప్రజా సంక్షేమ బడ్జెట్ రూపొందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వానికి మంజు కృతజ్ఞతలు తెలిపారు.



# గుర్రాల కోటకు చీటులు వారేనా?



**రాజకీయ ఒత్తిళ్లతోనే నోటీసులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల నోటీసులపై కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోషల్ మీడియా ద్వారా స్పందిం చారు. తమ స్వాధీనంలో ఉన్నభూములు ఏవీ కూడా ఆక్రమించుకోలేదని న్యాయబద్ధంగానే ఉన్నాయన్నారు.

- ఆక్రమించిన ఇరిగేషన్ భూములు ప్రభుత్వానికి అప్పజెప్పాలి.
- ప్రభుత్వ భూమితో కలిపి 30,61 ఎకరాలు కబ్జాచేసినట్టు గుర్తించాం
- కేతిరెడ్డి కుటుంబానికి ఇరిగేషన్ శాఖ అల్టిమేటం
- కేతిరెడ్డి సోదరుడి భార్య వసుమతి పేరుతో నోటీసులు జారీ

**ధర్మవరం మేజర్ న్యూస్:** గతప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా చెరువుతోపాటు ఇరిగేషన్ స్థలాన్ని దాదాపు 30.61 ఎకరాలు ఆక్రమించుకున్నారు. ఆక్రమించుకున్న భూములన్నీ ఇరిగేషన్(ప్రభుత్వం) శాఖకు అప్పజెప్పడానికి కేవలం రెండు రోజులే గడువు ఉంది. లేదంటే తామే ఆ భూములన్నీస్వాధీనం చేసుకోవాల్సివస్తుందని ఈ మేరకు ఇరిగేషన్ శాఖ అధికారులు కేతిరెడ్డివెంకట రామిరెడ్డి సోదరుని భార్య గాలి వసుమతి పేరిట నోటీసులు జారీ చేయడం సత్యసాయి జిల్లాలో తీవ్ర సంచలనం రేకెత్తించింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సర్వేనెంబరు 661-1(908,909,910)లలో 20.61 ఎకరాల ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించినట్టు అప్పట్లో భారీ ఎత్తున ప్రచారం జరిగింది. అదే విధంగా మల్లాకాల్వ గ్రామ పరిదిలో 1-1, 2-1, 2-2, పోతులనాగేపల్లి గ్రామ పరిధిలో 43.ఏ, 43.2ఏ, 43.2బీ సర్వేనెంబర్లలోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి తన మరదలు వసుమతి తన అనుచరుడు జోగన్నగారి సూర్యనారాయణ పేరుతో ఉంచినట్టు తెలుస్తోంది. ఇరిగేషన్కు సంబంధించి ఈనెల 13వతేదీలోగా రెవిన్యూ భూములకు సంబంధించి 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు.

### నారాలోకేశ్ పాదయాత్ర సమయంలో సెల్ఫీ ఛాలెంజ్..

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని ధర్మవరం పట్టణానికి ఆనుకుని ఉన్న చిక్కవడియార్ చెరువుతో ప్రభుత్వ భూములను కూడా ఆక్రమించారంటూ 2023 ఏప్రిల్లో అప్పటి టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శిగా ఉన్న నారాలోకేశ్ యువగళం పాదయాత్ర సందర్భంగా చెరువు కబ్జాపై బహిరంగ ఆరోపణలు సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. లోకేష్ ఆరోపణలు ఖండిస్తూ తాను భూములు ఆక్రమించలేదంటూ నేరుగా విజయవాడలో చంద్రబాబు నివాసముం టున్న ప్రాంతానికి వెల్లి కేతిరెడ్డివెంకట రామిరెడ్డి సవాల్ విసిరారు. మరుసటి రోజే చెరువు కబ్జాకు సంబంధించి ఆధారాలతో పాటు లోకేషన్లు కూడా లోకేశ్ విడుదల చేయడంతో కిమ్మనని పరిస్థితి కేతిరెడ్డి కుటుంబంలోనెలకొంది.



### ఏ ప్రాతిపదికన ఇరిగేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారంటే..

ధర్మవరం పట్టణ, మండల పరిదిలోని ఇరిగేషన్తోపాటు ప్రభుత్వ భూములు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తమ కుటుంబసభ్యుల పేరిట ఆక్రమించారంటూ ఆరోఫణలు రావడం తో పూర్తిస్థాయిలో సర్వేచేసి ఆక్రమించినట్టు నిర్ధారణ చేశారు. ధర్మవరంలోని క్రియశక్తి వడియార్(ధర్మవరంచెరువు) భూమిని మీరు ఎలాంటి అనుమతి పొం దకుండా ఆక్రమించుకున్నట్టు 1984 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15వ యాక్టు యొక్క సెక్షన్ 38ని బట్టి మరియు ప్రభుత్వ ఉత్తర్వుల నెంబర్ 188, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ 21-07-2011 తేదీని బట్టి గుర్తించినట్టుఇరిగేషన్ అధికారులు పేర్కొన్నారు. ఇందుకోసం ఈనెల 6న ఆక్రమించిన చెరువు భూమిని 7 రోజుల్లోగా ఖాళీ చేయాలని నోటీసులో ఆదేశిస్తూ చెరువు భూములలో సాగు చేసిన వివిధ రకాల పంటలు కానీ చెట్లు కానీ ఏదైనా కట్టడాలు ఉన్న సదరు భూముల్లో ఉంచిన యెడల ప్రభుత్వంకుదాఖలు కాబడినట్టు బావించపడుతుం దన్నారు.సదరు భూమిని ఖాళీ చేయని పక్షంలో ఆ భూమిని తక్షణమే ఎలాంటి సమాచారం లేకుండా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులమేరకు లోబడి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ఇరిగేషన్ అధికారులు నోటీసులో పేర్కొన్నారు.

### ఆక్రమించిన భూమిలో దర్జాగా పంటలు సాగు...

ఆరోపణలు ఉన్న సదరు భూముల్లో వివిధ పంటలు సాగుచేసినట్టు ఇరిగేషన్ అధికారులు గుర్తించారు. కర్నూల్ జిల్లాలో పుట్టిపెరిగిన గాలి వసుమతికి ధర్మవరం పట్టణంలో పిత్రార్జిత భూములు ఉండటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. రెవిన్యూ అధికారులు మనోళ్లైతే తిమ్మిని బొమ్మిని చేయగలరని తెలియచెప్పడానికి సాక్ష్యాత్తు నిదర్శనం గాలివసుమతి పిత్రార్జిత భూములే. ఈ భూములను కూడా ఆ రైతులను బెదిరించి అతితక్కువ రేటుకే కొనుగోలు చేసినట్టు అప్పట్లో తీవ్ర ఆరోపణలు వచ్చాయి.వీటిని ఆనుకుని ఉన్న సర్వేనెంబర్ 908, 909,910, 616-1 సర్వేనెంబరులో ఉన్న చెరువు స్థలం 20.61 ఎకరాల వరకు ఆక్రమించి కలిపేసుకున్నట్టు నిర్ధారించారు. ఇందులో విలాసవంతమైన పాంహౌస్, రేసింగ్ ట్రాక్ నిర్మించారు. అక్కడ గుర్రాలను ఏర్పాటుచేసి ప్రత్యేక షెడ్లు, ఆయన సేద తీరడానికి చెరువులో బోటింగ్ ఏర్పాటుచేసుకున్నారు. అప్పటి నుంచి ఆ గుర్రాల కోట అంటూ జిల్లా ప్రజలు నామకరణం చేయడంతో ఇప్పటికి వాటిని గుర్రాలకోట అని పిలుస్తూనే ఉంటారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీలను వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**



**అనంతపురము మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 427 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో అర్జీలను అందించేందుకు వచ్చిన ప్రజల దగ్గరకు వెళ్లి జిల్లా కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకొన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన నివేదికలను తయారు చేసుకోవాలని, ఈ పథకాలలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా ఏ స్థానంలో కొనసాగుతున్నామో తెలియజేసేవిధంగా నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ లను, క్యాన్సర్ ను నివారించవచ్చు, డిస్ట్రిక్ లెవెల్ యువ ఉత్సవ్ - 2024కు సంబంధించిన పోస్టర్ లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## అనంతలో అట్టహాసంగా..

**ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ప్రారంభోత్సవం...**

**అనంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తాం..**

**ది గుత్తి టౌన్ బ్యాంక్ చైర్మన్ జిలాన్ బాష**

**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు, అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్, జనసేన రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ యాదవ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రజలకు ది గుత్తి టౌన్ బ్యాంక్ ద్వారా మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందిస్తామని బ్యాంక్ చైర్మన్ జిలాన్ భాష అన్నారు. సోమవారం నగరంలోని విద్యుత్ సర్కిల్లో ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నాల్గవ బ్రాంచ్ ని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఘనంగా ప్రారంభించారు. గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చ్కెర్మన్ అబ్దుల్ జిలాని అధ్యక్షతన బ్యాంకు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చ్కెర్మన్ చలసాని రాఘవేంద్రరావు, అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జేఎల్ మురళీధర్, జనసేన రాష్ట్ర నేత బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, టిడిపి నాయకులు గంగారామ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నాలుగో బ్రాంచ్ను ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో సహకార సంస్థల అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజల మధ్య అంతరాలు పెరుగుతున్న నేపథ్యంలో సహకార సంస్థల పాత్ర మరింత పెరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒకరి కోసం అందరూ.. అందరి కోసం ప్రతి ఒక్కరూ అనే ప్రాథమిక సహకార సూత్రాల ఆధారంగా సహకార బ్యాంకులు పనిచేయాల న్నారు. రాష్ట్రంలో 40కి పైగా సహకార బ్యాంకులు ఉంటే వాటిలో వందేళ్ల చరిత్ర కలిగిన బ్యాంకులు చాలా ఉన్నాయన్నారు. సహకార బ్యాంకుల విషయంలో ప్రభుత్వాల పాత్ర నామమాత్రంగా ఉంటుందని, సహకార బ్యాంకులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సంస్థలని పేర్కొన్నారు. సహకార బ్యాంకుల అవసరాన్ని ఐక్యరాజ్య సమితి కూడా గుర్తించిందని, 2025 సంవత్సరాన్ని సహకార సంవత్సరంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ రామ్మోహన్, సీఈవో మహేశ్వర ప్రసాద్, డైరెక్టర్లు నాగరాజు, కృష్ణ, వీరన్న, సి. నాగరాజు, మహబూబ్ బాషా, మధుసూదన్ గుప్తా, డి. వెంకటేష్, వెంకటేష్ బాబు, మేనేజర్ అనిల్ కుమార్, అనంతపురం అర్బన్ టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు రొల్ల భాస్కర్, సుంకర రమేష్, కృష్ణ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** క్యాన్సర్ నివారణకు ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమ వారం కలెక్టర్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14 నుండి ఇంటి వద్దనే ఉచితంగా క్యాన్సర్ పరీక్షలకు సంబంధించిన గోడపత్రిక ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 14 నుండి జిల్లాలో ఎన్ సిడి 3.0 కార్యక్రమం మొదలవుతుందని, అందులో షుగర్, బీపీ, నోటి క్యాన్సర్ ,రొమ్ము క్యాన్సర్, అలాగే గర్భాశయం ముఖ క్యాన్సర్ కు సంబంధించి ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తునట్లు తెలిపారు. ప్రజలు అందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారి మంజువాణి మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్య%శీ% అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.జబ్బు రాకముందే జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సర్వేలో ప్రతి ఇంటికి 18 సంవత్సరాలు పైబడిన వారికి ఎత్తు, బరువుతో పాటు బీపీ, షుగర్ పరీక్షలు అలాగే క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ,డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, డిపిఓ సమిత, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి బాయ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ స్వర్ణాంధ్ర బాటకు సాకారం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర సాధనకు బాటలు వేస్తుందని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మి నరసింహులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరికి ప్రయోజనము పొందే బడ్జెట్ ను ప్రకటించడం గమనార్హం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు కూడా బడ్జెట్ లో డబ్బులు కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు అతి త్వరలో ఉచిత బస్సు పథకం అమలుచేయడం జరుగుతుందన్నారు.వ్యవసాయం,ఆరోగ్యం,చేనేత, కులవృత్తులకు బడ్జెట్ లో పెద్దపీట వేసిందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పై పూర్తి దృష్టి సారించడం జరిగిందని తెలిపారు.గత జగన్ ప్రభుత్వం పేపర్లకు పరిమితమైన బడ్జెట్ పెట్టడం జరిగిందని అన్నారు. శాసనసభ కు హాజరు కానీ వైసిపి ఎమ్మెల్యేలకు బడ్జెట్ పై మాట్లాడే హక్కు లేదన్నారు.

# గత బడ్జెట్ కంటే ఈ ఏడాది 23శాతం పెరిగింది

**-వైద్య, విద్య రంగాలకు రాష్ట్రబడ్జెట్లో బారీ కేటాయింపు - మంత్రి సత్యకుమార్ యాదవ్**



ధర్మవరం మేజర్ న్యూస్ : గత బడ్జెట్ కంటే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్ 23శాతం పెరిగిందని, అందులో వైద్య, విద్యరంగాలకు కూడా బారీగా బడ్జెట్ కేటాయించారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్లో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యకోసం రూ. 18,421 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్లకు మంత్రిసత్యకుమార్యాదవ్ ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కేటాయింపు ద్వారా రాష్ట్రం లోని ఆరోగ్య సేవలు మరింత మెరుగుపడతాయని, ప్రజల ఆరోగ్యం కోసం కీలకమైన పథకాలు, సదుపాయాలు మరింత విస్తరిస్తాయన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపుతో ప్రజల ఆరోగ్యంపట్ల రాష్ట్ర ప్రభుత్వం అత్యంత శ్రద్ధ కట్టుబాటును కొనసాగిస్తుందని మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు.

# లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు సహకరిస్తా



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి మండల పరిధిలోని పంచాయ తీ ఆవరణంలో దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి గౌంగిటిపల్లి గ్రామానికి చెందిన గాజుల మదనమోహన్ నిర్మాణానికి హనుమంతు సాయంగా రూ. 60వేలు విలువచేసే నాలుగు టిప్పర్లు 24 యూనిట్లు కలిగిన కంకర నిర్మాణానికి విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. సోమవారం సాయంత్రం గాజుల మదన మోహన్ నివాసంలో కలిసిన జర్నలిస్టులుకు తమ వంతు సహాయ సహకారాలు కాకుండా నిర్మాణం పూర్తి అయ్యే దశలో వస్త్ర సామగ్రి అందజేస్తామని తెలిపారు. ఆయనకు కమిటీ సభ్యులు పూలమాలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకుడు గాజుల పాపన్న కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా ఆజాద్ : ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** గొప్ప రచయిత, భారతరత్న దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం ఎంతో ఆదర్శనీయమని అలాంటి దేశభక్తున్ని మనమందరం స్మరించుకోవాలి అని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ , ముఖ్యఅతిథిగా పాల్గొని, అబుల్ కలాం ఆజాద్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మౌలానా ఆజాద్ ఆదర్శ ప్రాయుడని భారత దేశ స్వాతంత్ర సమరయోధునిగా అందరి మన్ననలు పొందిన గొప్ప దేశభక్తుడు అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహనీయులతో కలిసి స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించారని తెలిపారు. తన ఉర్దూ రచనలతో స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను చైతన్య వంతులు గా చేశారని, ఉర్దూ పత్రికల సంపాదకునిగా, సాహితీవేత్తగా సామాజిక కార్యకర్తగా సమాజంలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపబడ్డారన్నారు. 1921 సంవత్సరంలో సహాయ నిరాకరణ 1930 సంవత్సరంలో శాసన ఉల్లంఘన, 1942లో క్విట్ ఇండియా ఉద్యమాల్లో ఆజాద్ క్రియాశీలక పాత్ర పోషించినట్లు ఎస్పీ తెలియజేశారు. మౌలానా ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చార న్నారు. అలాంటి గొప్ప దేశభక్తున్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డి.డి ప్రతాప్ సూర్యనారాయణరెడ్డి బాధ్యతల స్వీకరణ





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డి.డి)గా ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అదనపు డి.డిగా విధులు నిర్వహిస్తున్న కుష్బు కొఠారి స్థానిక సాంఘిక సంక్షేమ కార్యాలయంలో ప్రతాప్ సూర్యనారాయణరెడ్డికి డి.డి బాధత్యలను అప్పగించారు. ఈయన 2018లో సాంఘిక సంక్షేమ శాఖ డి.డిగా డైరెక్ట్ రిక్రూట్మెంట్లో ఎంపిక అయ్యారు. తొలి పోస్టింగ్ ఏలూరు జిల్లాలో డి.డి పనిచేశారు. అనంతరం కర్నూలు జిల్లా పుడా వైస్ చైర్మన్గా డిప్యూటేషన్ పై పనిచేశారు. డిప్యూటేషన్ అనంతరం సొంత డిపార్ట్మెంట్లో పోస్టింగ్ ధరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు అనంతపురము జిల్లా డి.డిగా నియమించడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ అనంతరం నూతన డి.డికు ఏ ఎస్సీడబ్ల్యూవోలు దామోదర్రెడ్డి, రామ్మోహన్, రాదిక, సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయ సూపరింటిండెంట్లు వెంకటలక్ష్మి, రవికాంత్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఉద్యోగులు, వార్డెన్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాము నాయక్, భాస్కర్రెడ్డి తదితరులు పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ సూపరింటిండెంట్లు, జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, ఉద్యోగులు కూడా నూత డి.డిని పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ద్విచక్ర వాహనం చోరీ

**– ఆసుపత్రిలో చోరీలు మితిమీరాయి**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అనస్తీషియా టెక్నీషియన్ విజయ్ కుమార్ కు చెందిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు ఆదివారం ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో వాహనాల చోరీ పరంపర కొనసాగుతోందంటూ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బుధవారం వైద్యం కోసం వచ్చిన వృద్ధుల వద్ద 12 వేల రూపాయలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన వైనం మరువకముందే మరోసారి దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆసుపత్రిలో విధులు ఎలా నిర్వర్తిస్తామంటూ ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో నిత్యం చోరీలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ద్విచక్ర వాహనాల చోరీలు వాహనాలకు సంబంధించిన సామాగ్రి చోరీల పరంపర, అదేవిధంగా నగదు సెల్ ఫోన్ లా దొంగతనాల వ్యవహారం రోజు రోజు కు పెరిగిపోతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తగిన చొరవతో వాటిని అరికట్టాలని కోరుతున్నారు.

# ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ హర్షనీయం

**– బిజెపి పట్టణ అద్యక్షుడు కరణం నాగేష్**



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్డిఎ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ హర్షనీయమని బిజెపి పట్టణ అద్యక్షుడు కరణం నాగేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్య - వైద్య- వ్యవసాయ రంగాలకు బడ్జెట్ లో మంచి కేటాయింపులు చేశారని, ఆరోగ్య రంగానికి రూ. 19 వేల కోట్లు వ్యవసాయ రంగానికి రూ. 43,500 కోట్ల కేటాయింపు అలాగే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కోసం రూ. 17వేల కోట్లు కేటాయించడం గ్రామాల అభివృద్ధికి, రోడ్లు, భవనాలకు సంబంధించి దాదాపు పదివేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. విద్య వైద్య పారిశ్రామిక రంగం ఇట్లా అన్ని రంగాలు అభివృద్ధికి తోడ్పడెలా నిధులు కేటాంచడం ద్వారా రాష్ట్ర ప్రజల అభివృద్ధికి యన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాన్ కు హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజెస్తున్నామని నాగేశ్ బాబు తెలిపారు.

# ధర్మవరంలో వైసీపీకి భారీ షాక్

**-పవన్ కళ్యాణ్ సమక్షంలో ....**
**-వైసీపీ కౌన్సిలర్స్ పార్టీ నాయకులు జనసేనలోకి చేరిక**






**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సముక్షం లో కలిగిరి కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ధర్మవరం పట్టణంలోని 31 వ వార్డు కౌన్సిలర్ ఎం. రమణమ్మ,28 వ వార్డు కౌన్సిలర్ సరితాల ఆశాబీ,12 వ వార్డు కౌన్సిలర్ తొండమల ఉమాదేవి, 12 వ వార్డు మాజీ కౌన్సిలర్ పి.రమాదేవి,13 వ వార్డు మాజీ కౌన్సిలర్ డిష్ రాజు,మరియు వైఎస్ఆర్సిపి పార్టీ వార్డు ఇన్చార్జులు 31 వ వార్డు ఇంచార్జ్ తోపుదుర్తి వెంకటరాముడు, 28 వ వార్డు ఇంచార్జ్ సరితాల మహమ్మద్ భాషా, 12 వ వార్డు ఇంచార్జ్ తొండమల రవి, మరియు సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ డిస్టిక్ ప్రెసిడెంట్ తొండమాల నాగార్జున , తొండమల సోమశేఖర్ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో ఉన్నారు. అనంతరం చేరిన వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలు,ప్రభుత్వ వైఖరి నచ్చక ఆ పార్టీని వీడినట్లు వారు పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్దాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఆ పార్టీలో చేరాలని నిర్ణహిం చుకోడం జరిగిందన్నారు. ధర్మవరం నియోజకవర్గ స్థానికుడైన టువంటి చిలకం మధుసూదన రెడ్డి అడుగుజాడల్లో ప్రజా సేవ చేయడానికి జనసేన పార్టీలోకి అంకితమవుతామన్నారు.

# నేటి నుంచి ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిధిలో గ్రామసభలు

**-గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక**
**-నాయకులు, ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**
**- మీ గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది సరైన వేదిక అన్న సునీత**



**రామగిరి మేజర్ న్యూస్** గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామసభలు నేటి నుంచి ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రారంభం కానున్నాయి. ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ధర్మవరం నియోజకవర్గంతో పాటు, రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో ఈ గ్రామ సభలు జరుగుతాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తహసిల్దార్, ఇతర మండల అధికారులంతా హాజరవుతారని... గ్రామంలో సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పై గ్రామసభలు జరగనున్నాయని.. ప్రజలు తమ సమస్యలు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చు అని అన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ కు వెళ్లి విన్నవించు కుంటారని... అయితే ఇది చాలామందికి వ్యయ ప్రయాసలతో కూడుకున్నదిగా మారిందన్నారు. అందుకే అధికారుల సేవలు మరింత విస్తృతం చేసే విధంగా గ్రామాల్లోనే గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కరించు కోవచ్చున్నారు. మండలంలో నేటి నుంచి ఈనెల 28వ తేదీ వరకు గ్రామసభలు జరగనున్నాయని... దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధి కోసం, అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా సునీత అన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేకంగా చొరవ చూపుతోందన్నారు.

# చేనేత కుటుంబానికి తెదేపా అండ

**-ప్రతి సంక్షేమ పథకం అందేలా చూస్తాం - సీనియర్ తెదేపా నాయకులు**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతాంగం తర్వాత రెండవ వృత్తిగా ఉన్న చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకుని బలవత్ మరణానికి గురి అయిన కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామానికీ చెందిన చేనేత కార్మికుడు చింతా హరి మదనపల్లి వద్ద ఉన్న నీరుగట్టువారిపల్లి లో బలవన్మరణం పొందాడు. కుటుంబ విషయం తెలుసుకున్న సీనియర్ తేదేపా నాయకులు వెంకటేశ్వరరావ్ చింతా హరి కుటుంబాన్ని పరామర్శించి హరి భార్యతో, పిల్లలతో పలు విషయాలు అడిగి, మీ కుటుంబానికి అండగా మేం ఉన్నాం, మంత్రి సవిత మీ కుటుంబానికి రావలసిన ప్రతి సంక్షేమ పథకం అందిస్తామన్నారని, ఎళ్ళవెళలా మీకు కొండంత అండగ ఉన్నామని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు 10 వేలు ఆర్థిక సహాయం అందించి, వారికి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు కార్యదర్శీ నీరుగంటి చంద్ర, పట్టణ అద్యక్షులు వడ్డే సూరి, తూముకుంట వెంకటరాముడు, మండల కార్యదర్శీ సూరీ, మాజి ఎంపిటిసి కిష్టప్ప, మాగెచెరువు సర్పంచు నరసింహ, రామాంజి, అంజి, కోతుల మూర్తి, పిఎన్ రామాంజి, సుబ్బు, మద్దిలేటీ, పెయింటర్ రామాంజి, శంకర, గోపి, డీలర్లు బాలు, ఈడిగ శీనా, గుడిపల్లి వెంకటరమనప్ప, లక్ష్మినారాయణలు పాల్గోన్నారు.



# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలో శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల మరియు ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాళ్ళు భక్తవత్సలంగారు మరియు విజయలక్ష్మి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ పిఓలు ఆజాద్, రఘునాథరెడ్డి మరియూ బాలమోహన్ ల పర్యవేక్షణలో కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని “జాతీయ విధ్యాదినోత్సవం”ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ ఆజాద్ గొప్ప విద్యా వేత్త మరియు సాహితీవేత్త గాంధీజీ నేతృత్వంలో స్వతంత్రోద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమర యోధుడు. భారతదేశానికి స్వతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రభుత్వం లో మొట్టమొదటి విద్యా శాఖమాత్యులుగా నియమింపబడి విద్యావిధానంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు మరియు భారతరత్న పురస్కారం అందుకొన్న గొప్ప వ్యక్తిగా వెలుగొందాడు. ఉర్దూ, బెంగాలీ, ఇంగ్లీషు, హిందీ, పారసి, అరబ్బీ బాషలలో మంచి పాండిత్యాన్ని సంపాదించిన విద్యావేత్త ఆజాద్. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జునైద్, నౌరీన్, శాంతి, శ్వేత, ధనమ్మ మున్నగువారు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీడీపీతోనే మైనార్టీలకు ప్రాధాన్యత



**ధర్మవరం మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీ లకు ప్రాధాన్యత అనిటీడీపీ మైనార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నాగూర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం లో ఆయన మాట్లాడారు... సీఎం చంద్రబాబునాయుడు ముస్లిం, మైనార్టీలకు బిరాజకీయ ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మ స్లీం మైనార్టీకార్పొరేషన్చైర్మన్ మౌలాన అబ్దుల్ ముస్తక్ అహమ్మద్ను నియమిం చారన్నారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఆఫ్ అడ్వైజర్గా క్యాబినెట్ ర్యాంక్ హెూదాతో మహమ్మద్రీప్ను నియమించడం ఇందుకు నిదర్శనమన్నారు. అంతేకాకుండా గతంలో రంజాన్తోఫా, చంద్రన్న పెళ్లికానుక వంటివి ముస్లింల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అత్తర రహీంబాషా, క్లస్టర్ ఇన్చార్జ్ రాళ్లపల్లిషరీప్, నాయకులు సమీర్, సలీం, రావులచెరువు కుళ్లాయప్ప, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం




**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ త్రివేణి మాట్లాడుతూ.. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ ఇండియాకు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం సమ యంలో అరబేశాల మద్దతును(ఇం డియాకు) తెలిపేలా కృషిచేశారన్నారు. ఈయన మొదట విద్యామంత్రిగా మానవరుల అబివృద్ధి మంత్రిగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి బి.గోపాల్నాయక్, అద్యాపకులు షమీవుల్లా, పావని, చిట్టెమ్మ, భువనేశ్వరి, కిరణ్కుమార్, సరస్వతి, మీనా, ఆనంద్, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు ప్రదానం

**ధర్మవరం మేజర్ న్యూస్:** నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపనవారవుతారని విశ్వదీపా సేవాసంఘం వ్యవస్థాపకులు కోళ్లమొరం చంద్రశేఖర్రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా పొట్టిపాడు గ్రామానికిచెందిన గొల్లఇంద్రతేజ మరణించారు. దీంతో విశ్వదీపా సేవాసంఘం ప్రతినిధులు కుటుం బసభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారంతో విశ్వదీపా సేవాసంఘం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ, హైదరాబాద్ ఎల్విప్రసాద్ కంటి ఆస్పత్రి టెక్నీషియన్ శ్రీకాంత్ అనంతపురం సర్వజనా ఆస్పత్రిలో నేత్రాలను సేకరించామన్నారు.

# కార్యకర్తలందరూ టిడిపి సభ్యత్వం తీసుకోండి

**-మాజీ ఎంపీపీ పరంధామ యాదవ్**



**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి కార్యకర్తలు అందరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని మాజీ ఎంపీపీ పరందామ యాదవ పేర్కొన్నారు. సోమవారం మండలం లోని టిడిపి కార్యాలయం లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్యక ర్తలతో స్వయంగా సభ్యత్వాన్ని నమోదు చేయించారు. మాజీ ఎంపీపీ పరందామ యాదవ మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడుతున్నామని సభ్యత్వ నమోదు వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కొండాపురం ఈడిగ నాగభూషణ కంచుకుంట దుర్గప్ప, గంగిరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాప్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా ఆదినారాయణ ఎంపిక

**-జిల్లా, మండల స్థాయి కమిటీలన్నీ రద్దు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జాప్ (జర్నలిస్ట్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ )యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎస్ ఆదినారాయణ (ధర్మవరం సమాచారమ్ )ఎడిటర్ ను ఎంపిక చేసినట్లు జాప్ రాష్ట్ర అధ్యక్షులు ఎండివిఎస్ ఆర్ పున్నం రాజు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎం. యుగంధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా జాప్ శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన ఆదినారాయణ మాట్లాడుతూ నామీద నమ్మకంతో జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్)అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యల కోసం సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. కాగా ఇప్పటి వరకు జిల్లాస్థాయిలో ఉన్న అన్ని జిల్లాజాప్ కమిటీలను రద్దు చేయడం జరిగిందిని, తొలుత కొత్తగా నియోజకవర్గ కమిటీలు వేసి, డిసెంబర్ అఖరులో జరిగే జిల్లా స్థాయి సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గంను ఎంపిక చేసి చేస్తామని తెలిపారు.

# చిన్న పీర్ల చావిడి నిర్మాణానికి పునాది పూజ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** తాడిమర్రి గ్రామంలోని మసీదు వీధిలో గల చిన్న పీర్ల మకాన్ నిర్మాణానికి సోమవారం నాడు ముంతిమడుగు హర్ష ఆధ్వర్యంలో చావడి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగ0గా హర్ష టెంకాయ కొట్టి చావిడి నిర్మాణానికి పునాది వేశారు. ఈ సందర్భంగా ముంటిమడుగు హర్ష మాట్లాడుతూ చాలాకాలంగా చిన్న పీర్ల పండుగ జరుపుకోవడానికి ఇక్కడ మందిరం లేక చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని అందువల్లనే చిన్న పీర్ల పండుగ ఘనంగా నిర్వహించుకోవడానికి ఆకర్షణీయంగా అలంకరించుకోవడానికి చాలా చక్కగా అద్భుతమైన పీర్ల చావడి నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ మిఠాయిలు మిక్చర్ పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముంతిమడుగు వినోద్ కుమార్ , వై మురళి గౌడ్ శంకర్ ప్రవీణ్ కుమార్ బండారు బద్రీనాథ్ ముస్లింలు షేక్షవాలి పారు జుబేద్ తదితరులు పాల్గొన్నారు.

# దోన రామేశ్వర స్వామి దేవాలయంలో పూజలు



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని వెస్ట్ నర్సాపురం పంచాయతీలోని చిన్నజలాలపురం గ్రామ సమీపంలోని శ్రీ ధోన రామేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస రెండవ సోమవారం పూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు సుబ్బరంగయ్య స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధోన రామేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు,రుద్రాభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసినట్లు తెలిపారు. పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలియజేశారు.

# ఘనంగా తెదేపా సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమం

## - హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర, మేజర్ న్యూస్: నియోజక వర్గ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వా మి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మా జీ ఎమ్మెల్యే గుండుమల, రాష్ట్ర కార్య దర్శి శ్రీనివాస్ మూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వం నమోదు ప్రక్రియ వేగవతం చేయాలని, అదేవిధంగా సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ భరోసా కల్పిస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ని పార్టీ కార్యకర్తలందరికీ తెలియజేసి సభ్యత్వం చేసుకొనే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వం నమోదు ప్రక్రియను విజయవంతం చేసి రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో మడకశిరను నిలపాలని నాయకులకు వారు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, జడ్పిటిసి లు, కార్యదర్శులు ,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆణిమెటర్లు, సర్పంచులు, మాజీ సర్పంచ్, ,, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కార్తీక సోమవారం సందర్భంగా అన్నదానం



శింగనమల(పుట్లూరు), మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర కార్తీక సోమవారం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు బిజేపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 56 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి చేయడానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబులేష్, అమరనాథ్ రెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యార్థినిగా పరిగి ప్రభుత్వ ఉర్దూ హైస్కూల్ విద్యార్థిని

**పరిగి మేజర్ న్యూస్ :**,శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం పరిగి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏస్.నూర్ - ఏ - కోనైన్, తండ్రి పేరు ఏస్ సర్దార్ భాష,2023-2024 వ సంవత్సరానికి గాను 2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక ప్రతిభ చూపి ఉత్తమ విద్యార్థినీ ఎంపిక కావడం జరిగింది.నేడు జిల్లా కేంద్రంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సదరు విద్యార్థిని నీ జిల్లా కలెక్టరు మరియు జిల్లా విద్యాధికారి సన్మానించి ,అభినందించి ప్రశంసా పత్రాన్ని అందించారు.విద్యార్థినీ చదువుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి,విద్యార్థినీ తల్లి తండ్రులకు స్కూల్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి జబీనా , ప్రధానోపాధ్యాయులు శ్రీ డా.బాబా ఫక్రొద్దీన్ శుభాకాంక్షలు తెలియచేసారు.అలాగే విద్యార్థిని ఇంకా ఉన్నత చదువులు చదువుకొని జీవితములో ఉన్నత స్థాయికి చేరుకోవాలని



ఆకాంక్షించారు.పరిగి మండల విద్యాధికారులు లక్ష్మి దేవి , శేషాచలం విద్యార్థినికి అభినందనలు తెలియజేసారు.

# ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ బహిరంగ సభ

**నల్లమాడ,మేజర్ న్యూస్:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా 14 పంచాయతీలలో నిర్వ హించిన సామాజిక తనిఖీ బృందం గ్రామా ల్లో పర్యటించి నిర్వ హించిన పనులను పండ్లతోటలు సిమెంట్ రోడ్లు పూడికతీత పనులు సచివాల యాల నిర్మాణాలు అంగన్వాడి కేంద్రాలు కేంద్రాలు స్వచ్ఛభారత్ ఆయుష్మాన్ భవ ఇతర పథకాలలో సంబంధించిన పనులను డిఆర్పిలు గ్రామాల్లో క్షేత్రస్థాయి లో పర్యటించి పరిశీ లించడం జరిగింది. అందులో భాగంగానే సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బహిరంగ సమావేశం నిర్వహిం చారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పిడి విజయ ప్రసాద్. వెంక టశివారెడ్డి, ఏపిడి జ్యోతి, విజిలెన్స్ విభాగం నాగేశ్వర రావు, ఎస్ఆర్పి ఆవులయ్య, ఏపీఓ సూర్యనారాయణ, రఘునాథ్ రెడ్డి, ఎంపీడీవో ఇన్చార్జి రాబర్ట్ విల్సన్, తదితరులు హాజరయ్యారు. గ్రామాల వారీగా నివేదికలను ప్రజల ముందు బహిర్గ తం చేశారు. చారుపల్లి పంచాయతీలో 15 వేల 706 రూపా యలు, కొండకింద తండా జీరో బ్యాలెన్స్, వంకర కుంట పంచాయతీలో 1285 రూపాయలు, మసకవంకపల్లి పంచాయతీలు 10352 రూపాయలు, రెడ్డిపల్లి పంచాయతీ 2000 రూపాయలు, పులగం పల్లి పంచాయతీ 200, పాత బత్తలపల్లి పంచాయతీ 1927 రూపాయలు, పెమన కుంటపల్లి తాండ 3000 రూపాయలు, ఎర్రవంకపల్లి



పంచాయతీ 11720 రూపాయలు, వేళ్ళ మద్ది పంచాయతీ జీరో బ్యాలెన్స్, దొన్నెకోట పంచాయతీ 1448 రూపాయలు, గోపేపల్లి పంచాయతీ 1000 రూపాయలు, కురుమల పంచా యతీ 2200, నల్ల మాడ పంచాయతీలో 917 రూపాయలు, అవినీతి జరిగినట్లు బహిరంగ సభలో అధికారుల వివ రించారు. ఈ కార్య క్రమంలో అన్ని పంచాయతీల క్షేత్రస్థాయి సహాయ కులు, ఈసీ షేక్షావలి, టిఏ లు లక్ష్మీకర్ రెడ్డి, నాగేంద్ర, ప్రసాద్, బాల మురళి, క్లస్టర్ టి ఏ లు ప్రతాప్ రెడ్డి, ప్లాంటేషన్ సూప ర్వైజర్ జయ రాములు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, టెక్ని కల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం...

## - నాలుగేళ్ల బాలుడికి తీవ్ర గాయాలు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : పుట్టపర్తి రూరల్ మండల కేంద్రం లోని గంటల మార మ్మ గుడి వద్ద సోమవారం మూడు గంటల సమయంలో బస్సును ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా స్థానికులు తెలిపిన వివరాల మేరకు పుట్టపర్తి నుంచి గోరంట్ల వైపు దేవేంద్ర తన 4 ఏళ్ల కుమారుడు శరత్ తో కలిసి గోరంట్ల వైపు ద్విచక్ర వాహనంలో వెళుతున్నాడన్నారు. సరిగ్గా గంటల మారెమ్మ గుడి వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఢీ కొట్టిందన్నారు. వెంటనే హుటాహుటిన సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారన్నారు. బాలుడికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారన్నారు.

# ఏఈఓగా ప్రశాంతి బాధ్యతలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల వ్యవసాయ కార్యాలయం నందు ఏఈఓగా ప్రశాంతి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లచెరువు మండలంలోని ఎం. అగ్రహారం గ్రామ సచివాలయం లో విఏఏ ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించి పదోన్నతి పై ఏఈఓగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. మండల రైతాంగానికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి ఇచ్చేస్తానని తెలిపారు.

# సాయం చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తోటి రైతు కు సాయం చేయడానికి వెళ్లి నరసింహారెడ్డి (38) అనే దొరిగల్లు కు చెందిన వ్యక్తి విద్యుత్ షాక్ గురై సోమవారం ఉదయం మృతి చెందారు. సీఐ శ్యామారావు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి, మండల పరిధిలోని దొరిగల్లు గ్రామానికి చెందిన నరసింహారెడ్డి గ్రామంలో వ్యవసాయ కూలీగా మరియు చిన్న చిన్న మరమ్మత్తులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. సోమవారం ఉదయం అదే గ్రామానికి చెందిన రైతు తన బోరు బావి వద్ద గల విద్యుత్ మోటార్ పనిచేయడం లేదని తెలపడంతో వాటిని సరి చేయడానికి ప్రయత్నిస్తున్న సమయంలో నరసింహారెడ్డి విద్యుత్ షాక్ కు గురి అయ్యారు. దీని గమనించిన వారు అతనిని చికిత్స నిమిత్తం బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారన్నారు. బాధితునికి భార్య మౌనిక ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# తిరుమల భక్త బృందం పాదయాత్ర

## -తిరుమల పాదయాత్ర కమిటీ

మడకశిర మెజర్ న్యూస్: మడకశిర నుండి ప్రతి ఏటా ఆనవాయితీగా సాగుతున్న తిరుమల పాదయాత్రలో భాగంగా ఈ ఏడాది కూడా నవంబర్ 10 వ తేదీన మడకశిర నుండి తిరుమల కు బయలుదేరుతామని తిరుమల పాదయాత్ర కమిటీ తెలిపారు. ఈ పాదయాత్ర ఏడు రోజుల పాటు కొనసాగుతూ 8వ రోజు అయిన 17వ తేదీ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుంటామని వారు తెలిపారు. కావున నియోజకవర్గ భక్తాదులు ఈ విషయాన్ని గమనించి పాదయాత్రకు బయలుదేరు సభ్యులు తమ వివరాలను కమిటీ సభ్యులకు తెలియజేయాలన్నారు.

# బరితెగింపు



- కథనాలు ప్రచురిస్తున్నా మారని వైనం
- సూత్రధారులు పాత్రధారులు ఉన్నతాధికారులేనా?
- ఈ వ్యవహారంపై అనేక అనుమానాలు - బరితెగింపు వ్యవహారం కొలిక్కి వచ్చిన....
- సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రైవేటు ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ దందా
- పట్టుకున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఇటీవల సూర్య దినపత్రికలో "సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రైవేటు దందా" పేరుతో కథనాన్ని ప్రచురించారు. దాన్ని నిజం చేస్తూ సోమవారం రాత్రి నగరంలోని వంశీ ఆసుపత్రికి చెందిన ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ యదేచ్ఛగా ఆసుపత్రి ప్రాంగణంలో పేషంట్ నుంచి రక్త నమూనాలను సేకరిస్తుండగా ఆసుపత్రిలోని సెక్యూరిటీ సిబ్బంది అతనిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రైవేటు దందా వ్యవహారం వందకు వందశాతం వాస్తవమేననే వాస్తవాన్ని వెలుగు తీసింది. ఇందుకు సంబంధించి సమగ్ర విచారణను ఉన్నతాధికారులు, పోలీసుల సమక్షంలో నిర్వహించడం ద్వారా దీనికి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరో బయటికి వస్తుందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ ఆధీనంలో ప్రభుత్వ ఉన్నతాధికారుల సమక్షంలో కొనసాగుతున్న ఆసుపత్రి ప్రాంగణంలో యదేచ్ఛగా నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ ఎలాంటి భయం ఆందోళన లేకుండా పేషంట్ నుంచి రక్త నమూనాలు స్వీకరించి తీసుకెళ్తున్నాడు అంటే దీని వెనుక ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరు అనే ప్రశ్న పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతోంది.

## ఆసుపత్రి వర్గాల మౌనం

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి సూర్య దినపత్రికలో కథనం ప్రచురించిన అనంతరం ఆసుపత్రి వర్గాలు కనీసం నోరు కూడా మెదపకుండా వ్యవహరించడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వీటికి సంబంధించి ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం నడవడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది అంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి సంబంధించి ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలివేయడంతో ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. వార్తా కథనాలు ప్రచురించిన తర్వాత కూడా ఇలా యదేచ్ఛగా ప్రైవేటు ఆసుపత్రికి చెందిన ల్యాబ్ టెక్నీషియన్ ఆసుపత్రిలో నమూనాలు సేకరిస్తున్నాడు అంటే దీని వెనక ప్రధాన సూత్రధారులు పాత్రధారులు అందరూ ఆసుపత్రికి చెందిన ఉన్నతాధికారులే అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కథనం ప్రచురితమైన తరువాత కూడా ఉన్నతాధికారులు దానిని సరిదిద్దేందుకు కానీ దానికి సంబంధించిన ఖండిస్తూ ఎలాంటి పత్రిక వివరణ కూడా అందించకపోవడంపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఉన్నతాధికారుల ప్రమేయంతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీని వెనుక వారే సూత్రధారులు పాత్రధారులుగా వ్యవహరించి ఇలాంటి దౌర్భాగ్యానికి దిగారంటూ విమర్శిస్తున్నారు. వార్త కథనం ప్రచురించిన తర్వాత కూడా కనీసం దానిని ఖండిస్తూ ఖండన కూడా అందించకపోవడంపై వారి సొంత శాఖలోనే వారి పట్ల తీవ్రమైన విమర్శలు గుప్పుమంటున్నాయి. వారి ప్రమేయంతోనే ఈ వ్యవహారం అంతా గత కొన్నేళ్ల నుంచి కొనసాగుతోందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

## పర్యవేక్షణ గాలికొదిలేశారు

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించిన నిధులు విధులు ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వారే చూసుకుంటారు. కానీ ప్రత్యేకంగా సూపరింటెండెంట్ నియమించి పర్యవేక్షణను వారి కనుసన్నులలో కొనసాగించాలని ఆదేశించారు. కానీ ఇక్కడ వ్యవహారం పూర్తి భిన్నంగా కొనసాగుతోంది. ఆసుపత్రికి ఎవరు వస్తున్నారు ఏమి చేస్తున్నారు



ఇంతటి దుర్భరమైన పరిస్థితి నెలకొన్న కనీసం ఉన్నతాధికారులు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీని వెనుక వారే ప్రధాన సూత్రధారులుగా ఉన్నారని దీనితోనే వారు దీనిని ఖండించేందుకు కూడా తమ నిర్ణయం తీసుకోలేక ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. పర్యవేక్షణను గాలికొదిలేసిన వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ఆసుపత్రిలో అంతా గోప్యంగా ఇష్టానుసారంగా వ్యవహారం కొనసాగుతోందని గతంలో అనేక వార్తా కథనాలు ప్రచురించిన ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిపోయిందంటూ విమర్శిస్తున్నారు. సిబ్బంది వ్యవహారం కూడా తీవ్ర చర్చనీయాంశగా మారింది. కేవలం చుట్టపు చూపుగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారుల వ్యవహారంపై కూడా అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి దౌర్భాగ్యమైన అలసత్వమైన విధుల కారణంగానే ఇలాంటి పరిస్థితి నెలకొందని తీవ్రంగా వారిపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,


### స్వాతంత్ర్య సంగ్రామంలో

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక పాత్ర

- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి - తాడిపత్రిలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సంగ్రామం లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ది ప్రత్యేకమైన పాత్ర అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలలో భాగంగా పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర అనంతరం దేశంలో తొలి విద్యా శాఖ మంత్రిగా దేశంలో విద్యాభివృద్ధికి ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు ఆదర్శప్రాయమని



కొనియాడారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ను ఆదర్శంగా తీసుకొని తమ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయికి చేర్చాలని ఆయన ఆకాంక్షించారు. విద్యకు సంబంధించి తమ అండదండలు పూర్తిస్థాయిలో ఉంటాయని వారికి స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో విద్యాభివృద్ధికి తాము ప్రత్యేక కృషి చేస్తున్నామని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైద్యులు, మత పెద్దలు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేకంగా సన్మానించారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న మదర్సాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు ప్రత్యేకంగా పాఠ్య పుస్తకాలను అందజేశారు. విద్యాభివృద్ధికి తమ తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి తహసిల్దార్ రజాక్, ఎంపీడీవో, మైనార్టీ వైద్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మసీదు కమిటీ పెద్దలు, మైనార్టీ నాయకులు, ం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు.








# బాధితులకు న్యాయం చేస్తాం

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ వర్కర్స్‌కు వేతనాలు చెల్లించండి

**- యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగవేణి, లక్ష్మీదేవి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్ కు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని యూనియన్ నాయకులు నాగవేణి ,లక్ష్మీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో మహేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులతోపాటు సిఐటియు నాయకులు అయూబ్ కాన్, ఆదినారాయణ మాట్లాడుతూ ధర్మవరం రెవిన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్ (ఆయాలకు) పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెరగడంతో కార్మికుల కుటుంబాలు ఏమి కొనేటట్లు కానీ, ఏమి తినేటట్లు కానీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా వారికి ప్రభుత్వం కేవలం 6000 రూపాయలు మాత్రం వేతనాలు ఇస్తున్నాదని, చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలు గడవడం చాలా దారుణంగా ఉన్నాయన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పి.ఎఫ్. ఈ.ఎస్.ఐ. సౌకర్యాలను కల్పించి,సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. తొలుత ఆర్డిఓ కార్యాలయ ఆవరణ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చౌడమ్మ, జయమ్మ, అంజనమ్మ వరలక్ష్మి, ఫరాన, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా మైనార్టీ సంక్షేమ దినోత్సవం - ఎంఎండిఎ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ ఆదేశాల మేరకు పట్టణములోని కోట ప్రభుత్వ మున్సిపల్ హైస్కూల్ నందు మైనార్టీ వెల్ఫేర్ డే సందర్భంగా ముస్లిం మైనారిటీ డెవలప్ మెంట్ అసోషియేషన్ (ఎంఎండిఎ) ఆధ్వర్యంలో " మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి ,జాతీయ విద్యా దినోత్సవం" వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో కలసి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎండిఎ నాయకులు మాట్లాడుతూ భారతదేశ మొదటి కేంద్ర విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకలు విద్యార్థులతో కలిసి జరుపుకోవడం సంతోషం అన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని అలాగే మౌలానా అబుల్ కలామ్ చూపిన బాటలో నడుస్తూ ఆయన ఆశయాలను కొనసాగిద్దామని తెలిపారు. అబ్దుల్ కలాం ఆజాద్ జీవితం అందరికీ ఆదర్శమని, వారు విద్యావేత్త స్వాతంత్ర సమరయోధుడు అని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆజాదుకు నివాళులు అర్పించారు. మౌలానా అబ్దుల్ కలాం భారతదేశ తొలి విద్యామంత్రిగా పనిచేస్తూ విద్యా విధానంతో పాటు దేశ అభివృద్ధికి ఎంతో తోడ్పడడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్, ధర్మవరం నియోజకవర్గం అధ్యక్షుడు సయ్యద్ దాదా పీర్, ధర్మవరం అధ్యక్షులు ముల్లా ఫారూఖ్, మదీనా మసీదు కమిటీ సభ్యులు ఇనాయతుల్లా, శామీర్, ఇలియాజ్, జిక్రియా,ఖాదర్ వలీ, అప్సర్ మరియు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్డిటి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

**-బాల్యవివాహాలను అరికడదాం ఆర్డిటి ఏటీఎల్ పద్మావతి**



**రామగిరి మేజర్ న్యూస్:** బాల్యవివా హాలను అరికడదాం అని ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి పేర్కొన్నారు. సోమ వారం రామగిరి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న బాలికలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఆర్డిటి ఏటిఎల్ పద్మావతి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. అలాగే పీరియడ్ సమయంలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల జరిగే లాభాలను గూర్చి విద్యార్థులకు వివరించారు. అలాగే సమాజంలో ఆడపిల్లలు ఎలాంటి జాగ్రత్తలను పాటించాలని కొన్ని విషయాలను వారికి సూచించారు. ఈ అవగాహన సదస్సులు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి ,ఎస్టిఎల్ శారద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆహార పదార్థాలలో కల్తీ జరిగితే ఉపేక్షించను

**- ఆహార పదార్థాలు తనిఖీ అధికారి తస్లీమా**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పట్టణంలో హెూటల్లో లో ఆహార పదార్థాలలో కల్తీ జరిగితే ఉపేక్షించేది లేదంటూ ఆహార పదార్థాలు తనిఖీ అధికారి తస్లీమా పేర్కొన్నారు. సోమవారం పలు హెూటళ్ళు, బేకరిలు తనీఖీ చేయగా ఫ్రీడ్జ లలో మాంసాహం, అన్నం పెట్టడం పై అగ్రహం వ్యక్తం చేశారు. మనుషులు తినే ఆహరమేనా ఇది, పశువులకు కూడా మంచి మేత వేస్తాం, అలాంటిది మీ వ్యాపారాలను కాపాడే మనుషులకు ఇలాంటి నాణ్యతలేని ఆహరం ఇస్తారా అంటు అసహనం వ్యక్తం చేశారు. హెూటళ్ళళో, బేకరీలలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యత లేకుండ ఆహరం వాటి సమయం ఐపోయిన వస్తువులు, పదార్థాలు వాడిన వారిపై రేఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తినే పదార్థాలలో టేస్టింగ్ సాల్ట్, రంగులు వాడకూడదని, అదేవిధంగా నూనె పదార్థాలు నాణ్యత ఉండాలనీ, ముడు రోజులకు నూనే మార్చాలన్నారు. మళ్ళి వచ్చినప్పుడు ఎవరైన ఈ పద్దతులు వాడకుండ ఉంటే ఆ హెూటళ్ళను, బేకరీలను సీజ్ చేయడం జరుగుతుందని ఘాటుగా హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ధైర్యమిచ్చిన చేనేతలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన పలువురు పెళ్ళికీ వెళ్తు కర్నాటకలో రోడ్డు ప్రమాదానికి గురి అయ్యారు. ఈ సందర్భంగ సోమవారం గీతానగర్ కు చెందిన డికే నారాయ స్వామిని చేనేతలు పరామర్శించారు సోమవారం గీతానగర్ లోని డికే నారాయస్వామి ఇంటికెళ్ళి, ప్రమాదం జరిగిన పరిస్థితులను కనుక్కుని, జాగ్రతగ ఉండాలని, ఆరోగ్యం బాగా చూసుకోవాలని, మీకు అండగ ఉంటామని భరోసా ఇచ్చి ధైర్యమిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు సిసి హరి, గూడురు రమేష్, బండా శివప్రసాద్, రంగన గోపాల్, గట్టా మహేంద్ర, అమర్నాథ్, దాసరీ శ్రీనాథ్, రంగన గంగాధర్, పామిశెట్టి ఈశ్వర్, జగదీష్, మనోహర్, సుధాకర్ లు పాల్గోన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శివానగర్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల వ్యాప్తంగా నియమనిష్ఠ మాలలు ధరించి దీక్షను నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాముల మాల దరణ భక్తాదులకు బోర్ వెల్ అనిల్ కుమార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్ద ఎత్తున మలాదరణ స్వాములు పాల్గొన్నారు.

# జోరుగా తెదేపా సభ్యత్వాల నమోదు

**-సభ్యులను అభినందించిన వెంకటేశ్వరరావ్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెదేపా సభ్యత్వాలు జోరుగ కొనసాగున్నాయి. ఇందులో భాగంగా సోమవారం స్థానిక వినాయకనగర్ లోని బూత్ నెంబర్ 139 లో తేదేపా సభ్యత్వాలు అత్యధికంగా చేయించారు. తేదేపా సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావ్ మాట్లాడుతూ తేదేపా కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, తెదేపా జెండా మొసిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటాం అన్నారు, ఆంధ్రప్రదేశ్ లో తేదేపా వచ్చాక అభివృద్ధి, సంక్షేమం దూసుకెళ్తున్నాయని, స్థానిక మంత్రి సవిత పెనుకొండకు పరిశ్రమలు వచ్చి, యువతకు ఉద్యోగాలు వచ్చేలా కృషీ చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా 139 బూత్ లో అత్యధికంగ 222 తేదేపా సభ్యత్వాలు చేయించిన బూత్ కన్వీనర్ కిష్టప్ప, బూత్ కమిటి సభ్యులు చలపతి, కోతుల మూర్తి, ఆంజి, మద్దిలేటి, సుబ్బులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సిద్దలింగప్ప, హిందుపురం పార్లమెంటు కార్యదర్శీ నీరుగంటి చంద్ర, పట్టణ అద్యక్షులు వడ్డే సూరి, తూముకుంట వెంకటరాముడు, మండల కార్యదర్శి సూరీ, రామాంజి, అంజి, పిఎన్ రామాంజి, పెయింటర్ రామాంజి, శంకర, గోపి, డీలర్లు బాలు, ఈడిగ శీనా, గుడిపల్లి వెంకటరమనప్ప, లక్ష్మినారాయణలు పాల్గోన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్డును సుందరంగా తీర్చిదిద్దుదాం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ రైల్వే స్టేషన్ రోడ్డు ను అధినేకరణంగా సుందరికరంగా తీర్చిదిద్దుకుందాం అంటూ హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాట్లపై పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. మీడియాతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెనుకొండ పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు లేక చాలా అధ్వానంగా ఏర్పడిందని, అయితే కియా కార్ల కంపెనీ వచ్చిన తరువాత పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఈ రైల్వే స్టేషన్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు ఏర్పాటు చేయడం చాలా అవసరం అని అన్నారు. రైల్వే స్టేషన్ రోడ్డు చాలా అధ్వానంగా ఉందని ప్రజలు వినతిపత్రాలు ఇచ్చారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైల్వే స్టేషన్ రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు పార్లమెంటు సభ్యుల నిధులతో త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ఆగిన మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులు చేపట్టండి - ఎస్టీయు డిమాండ్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం చేపట్టిన పురపాలక నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు, పలు పాఠశాలలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ ఇదివరకే వచ్చిందని, వివిధ కారణాలతో షెడ్యూల్ మేరకు జరగాల్సిన పదోన్నతుల ప్రక్రియ నిలిచిన నేపథ్యంలో రి షెడ్యూల్ విడుదల చేసి పదోన్నతులు చేపట్టాలని కోరారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల తోపాటు, పాఠశాల సహాయకుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని చాలా సంవత్సర తర్వాత పురపాలక, నగరపాలక ఉపాధ్యాయుల పదోన్నతులను చేపట్టుతున్నందున ఆలస్యం లేకుండా జరపాలని, మొత్తం ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్డిఎంఏ వారు పదోన్నతి ప్రక్రియలో ఎక్కడ రోస్టర్ ఆగిందో రికార్డులను పరిశీలించి దాని కొనసాగించాలని, ఇదివరకే ఇతర మేనేజ్మెంట్లో ఉపాధ్యాయులు ఎవరికైనా రోస్టర్ పాయింటు కేటాయించి ఉంటే వాటిని ఒక సంవత్సరం పైగా కాలం అయింది కాబట్టి రద్దు పరచాలని డిమాండ్ చేశారు. 30% ఐఆర్ ను ప్రకటించాలి. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను తప్పించి బోధనకు పరిమితం చేయాలని, 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయడం సరికాదని, అపార్ గడువు పొడిగించాలని, 117 జీవో రద్దుచేసి పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శాఖ అధ్యక్షుడు షమీ వుల్ల ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఇమ్రాన్, ప్రవీణ్ ఉపాద్యాయులు పాల్గొన్నారు

# దేశ విద్యావిధాన రూపకర్త అబ్దుల్ కలాం ఆజాద్

**– రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘ అధ్యక్షులు ఖలందర్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** బ్రిటిష్ పాలకులు అమలు చేసిన విద్యా విధానాన్ని పారద్రోలుతూ దేశ భవిష్యత్ అవసరాలు తీర్చే, మేధావులను, పాలనా దక్షులను, సైంటిస్ట్ లను తయారు చేసేలా దేశంలో నూతన విద్యా విధానాన్ని రూపొందించిన గొప్ప దార్శనీకుడు స్వతంత్ర సమరయోధుడు దేశ తొలి విద్యాశాఖ మంత్రి అబ్దుల్ కలాం ఆజాద్ జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శనీయమని రాష్ట్ర ముస్లిం సంక్షేమ సంఘ అధ్య క్షులు ఖలందర్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలందర్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న మూలాన అబ్దుల్ కలాం ఆజాద్ దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా సఫలీకృత విద్యా వ్యవస్థ ఏర్పాటులో కీలక పాత్ర వహించాలన్నారు. గుమస్తాలను తయారు చేసి బ్రిటిష్ విద్యా విధానాన్ని పారద్రోలుతూ ప్రపంచానికి స్ఫూర్తి నింపేలా, భావితరాల వారు ఉత్తమ విద్యార్థులు గా రూపాంతరం చెందడానికి, స్వయం ఉపాధి పొందడానికి, ప్రపంచ స్థాయిలో భావితరాల వారిని మేధావులుగా తీర్చిదిద్దడానికి, భారతదేశ విద్యా ఔన్నత్యాన్ని చాటడానికి విద్యారంగంలో పలు విధానాలు రూపొందించి అమలు చేశారన్నారు. ప్రతి విద్యార్థి ఆయ నను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్డర్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, కేజీబీవీ ఎస్ ఓ ఫక్రు బి, డాక్టర్ ఇందుకూరు భాష, కో ఆప్షన్స్ సభ్యులు చిన్న బాలముని, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయ కులు నిసార్అహ్మద్, ఇన్చార్జి హెచ్ఎం పీరు నాయక్, షబ్బీర్, హైదర్ వలీ, ఇర్ఫాన్, యాసిన్, ఉపాధ్యా యులు షబ్బీర్, సైఫుల్ల, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** భారతరత్న డా. జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాన్ని, జాతీయ విద్య, మైనార్టీ సంక్షేమ దినోత్సవంను సోమవారం జిల్లాస్థాయిలో విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డినీ సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హాలులో జిల్లా మైనార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గత వారం రోజులుగా ఆజాద్ జయంతి ఉత్సవాన్ని, మైనార్టీ, విద్యా దినోత్సవాన్ని నిర్వహణ ఏర్పాట్లను ఎంతో సమన్వయంతో, మైనార్టీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇచ్చి, ఏర్పాట్ల లోనూ ఎక్కడ లోటు పాట్లు లేకుండా విజయవంతంగా ముగించారని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డి పనితీరును మైనార్టీ నాయకులు కొనియాడారు.



# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక..

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి దేవాలయం నందు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పలక ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. తనకల్లు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రామకృష్ణ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు అవకాశం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకు లకు నా తోటి దళిత కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శక్తి వంచన లేకుండా ఎమ్మార్పీఎస్ కార్యక్రమానికి పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు విశ్వనాథ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగరాజు, చిన్నప్ప శంకర చంద్రప్ప రమణ పారేసు, జమ్మూ రామచంద్ర కుల్లాయప్ప. తదితరులు పాల్గొన్నారు.





# వెస్ట్ నర్సాపురం పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని వెస్ట్ నర్సాపురం పంచాయతీలో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు మాట్లాడుతూ వెస్ట్ నరసాపురం పంచాయతీలోని చిన్నజలాలపురం,గురుగుంట్ల,వెస్ట్ నరసాపురం, నాగులగుడం గ్రామాలలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. పంచాయతీలోని నాలుగు గ్రామాలలో చెత్త,చెదారం తీసివేయడంతో పాటు మురుగు కాలువలు శుభ్రం చేస్తున్నామని తెలియజేశారు.గ్రామాలలో ఎటువంటి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇప్పటికే పారిశుధ్య పనులు చేపట్టి బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు తెలియజేశారు.పంచాయతీలో తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇప్పటికే అన్ని చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. పంచాయతీలో ఎటువంటి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇప్పటికే సచివాలయ ఆరోగ్య సిబ్బందితో ప్రజలకు తగు సలహాలు,సూచనలు అందించడంతోపాటు వారికి అవసరమైన మందులు అందుబాటులో ఉంచామని తెలియజేశారు.వెస్ట్ నరసాపురం పంచాయతీ అభివృద్ధినే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామని సర్పంచ్ తెలియజేశారు.

# జిల్లా సాంఘిక సంక్షేమశాఖ నూతన డిడికు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ నూతన డిడి గా బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డిని సోమవారం ఆయన ఛాంబర్ లో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటగ్ కమిటీ సభ్యులు నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు మీనుగా రామాంజనేయులు, ఆకులేడు ఓబులేషు, వంశీకృష్ణ ,ఈశ్వరయ్య ,బళ్లారి ఎర్రి స్వామి తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు చొరవ చూపాలని, ఎస్సీ ,ఎస్టీ లకు ప్రభుత్వం పథకాల ఫలాలు అర్హులకు అందేలా చడాలని కోరారు.

# కరువు మండలంగా ప్రకటించాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో తనకల్లు మండలం కూడా కరువు మండలంగా ప్రకటించా లని సోమవారం ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ అన్ని విధాల వెనకబడ్డ తనకల్లు మండలం ను కరువు మండలంగా ప్రకటించకపోవడం చాలా దురదృష్టకరమని రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షా భావ పరిస్థితుల వలన పంట దిగుబడి అంతంత మాత్రం కాగా దిగుబడి వచ్చే సమయంలో తుఫాను ప్రభావం వల్ల రైతులు పూర్తిగా నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీతో పాటు హామీ ఇచ్చిన పెట్టుబడి సాయాన్ని వెంటనే అందించా లన్నారు. అధికారులు నాయకులు పునరాలోచించి తనకల్లు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన రెండు లక్షల రుణమాఫీని ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేయాలన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ ఆఫీసర్ మల్లికార్జున్ రావు కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కౌలు సంఘం అధ్యక్షుడు చౌడప్ప యాదవ్, రైతు సంఘం నాయకులు కరీముల్లా, ఇక్బాల్, ఇర్ఫాన్, నరసింహులు, హైదరాబాద్, ఓబులేసు, నాగార్జున, సోమశేఖర్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



## లోక కళ్యాణ్ ప్రజా సాక్షి సమితి బంద్‌ను విజయవంతం చేయండి



మడకశిర మేజర్ న్యూస్: హిందూ ధర్మం ప్రైవేట్ దేవాలయాలను ప్రభుత్వం ఎండోమెంట్ పరిధిలోకి తీసుకొని ధూప దీప నైవేద్యం , పూజరులకు గౌరవ వేతనం మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని ఇదివరలో అనగా 2023 వ సంవత్సరంలో తహసిల్దారు గారికి వినతి పత్రం ద్వారా విన్నవించుకోవడం జరిగింది హిందూ ధర్మం పూజారులకు సదరు విషయంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు దీనికి నిరసనగా 13 11 2024 వ తేదీ అనగా బుధవారం మడకశిర బందుకు పిలుపునిస్తున్నాము. ఇందుకు మడకశిర మండల ప్రజలు, సహకరించి బందును విజయవంతం,చేయాలని కోరుకుంటున్నాము ఇందుకు ముందస్తు సమాచారం. అందిస్తున్నాము అంటూ తెలియపరచిన లోకళ్యాణ్ ప్రజా సాక్షి సమితి రాష్ట్ర అధ్యక్షులు టి సుబ్బరాయుడు, హిందూ ధర్మ ప్రైవేట్, దేవాలయాల పూజారులు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



గుడిబండ మేజర్ న్యూస్: మండలంలోని హిరేతుర్పి గొల్లర హట్టి గ్రామంలో చిత్తప్ప గారి నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు,మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి.మరియు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప,లాయర్ శివకుమార్, లింగాయత్ దుర్గేష్, ఇన్చార్జిలు లక్ష్మీ నరసప్ప, భీమరాజు,ఎంపీటీసీ శశికుమార్, ఈరన్న,నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీధి దీపాలను ఏర్పాటు



మడకశిర,మేజర్ న్యూస్: స్థానిక మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయతీ , అగ్రంపల్లి గ్రామం లో గ్రామస్తుల అభ్యర్థన మేరకు విధి దీపాలు ఏర్పాటు చేశామని కళ్ళుమరి సర్పంచ్ గంగమ్మ నాగరాజు తెలిపారు. గ్రామంలో వీధిదీపాలు లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆయన సోమవారం వీధిదీపాలను ఏర్పాటు చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం వీధి దీపాలను ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ గంగమ్మ నాగరాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంగమ్మ నాగరాజు, ,పంచాయతీ కార్యదర్శి వరదరాజు, వైస్ సర్పంచ్ నరసన్న, నాయకులు పెద్ద మూర్తి, మారుతీ రెడ్డి శ్రీరామప్ప రామాంజప్ప, నరసింహోప్ప, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు సోమవారం పట్టణంలోని శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఆ పాఠశాల అధినేత మోమిన్ సలీం భాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం మోమిన్ సలీం భాష మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, విద్యావేత్త అని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞాశాలి భాషా కోవిదుడు మహా దూరదృష్టి గల పరిపాలకుడిగా కీర్తింపబడినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలంబడి రైతులకు, ఎఫ్‌పిఓ గ్రూపులకు అవగాహన



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం వ్యవసాయ కార్యాలయం నందు హిందూపురం జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ అధ్యక్షతన పొలంబడి గ్రూపు సభ్యులకు ఎఫ్ పి ఓ మరియు లేపాక్షి, హిందూపురం, చిలమత్తూరు, గోరంట్ల, పరిగి మండలాల పొలంబడి రైతుల కు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఏడిఏ మాట్లాడుతూ పొలంబడి యొక్క ముఖ్య ఉద్దేశం తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు అవగాహన కల్పించడం. అలాగే ఈ సమావేశంలో సీడ్ సర్టిఫికేషన్ అధికారి సునీల్ పొలంబడి నందు రైతులు పండించిన మొక్కజొన్న పంటకు సర్టిఫికెట్ ఇవ్వడం రైతులు పండించిన పంటను కూడా సిరివరం కంబాల రాయుడు ఎఫ్ పి ఓ గ్రూప్ ద్వారా కొనుగోలు కూడా చేయడం జరుగుతుందని రైతులకు వివరించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ పొలంబడి నందు పురుగుమందులను తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా ఖర్చు తగ్గించి అధిక దిగుబడిని ఎలా సాధించాలని రైతులకు తెలియజేశారు. అలాగే భూసార పరీక్ష లను అనుసరించి ఎరువుల వాడకం గురించి మరియు విత్తన శుద్ధి, సమగ్ర పోషకాలు వాడకం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులు సురేంద్ర నాయక్, విజయ భారతి, వంశీకృష్ణ, మునికృష, ఏఈఓ లు వీఏఏ, కంబాల రాయుడు, ఎఫ్‌బిఓ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాలప్ప, ఎఫ్‌పిఓ గ్రూపు సీఈవోహరినాథ్ సభ్యులు ముఖ్యంగా రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

### – వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్:** జిల్లాలో ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పిడి, ఎంపిడిఓలు, ఎపిడిలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద కూలీల సంఖ్యను మరింత పెంచాలన్నారు. లేబర్ బడ్జెట్లో కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. లేబర్ బడ్జెట్ కు సంబంధించి విడపనకల్లు మండలంలో మరింత పురోగతి చూపించాలని, ఆ మండలంలో ఒక గ్రామ పంచాయతీలో పని జరగకపోవడంతో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు ఇవ్వాలన్నారు. అన్ని మండలాలు లేబర్ బడ్జెట్లో మరింత పురోగతి చూపించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ హౌస్ హెూల్డ్ కి సంబంధించి ప్రతివారం 20 మంది చొప్పున హౌస్ ఓల్డ్ కి పనులు కల్పించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం పనికిరాదని, ఇతరులు కూడా ఎక్కువమంది పనులకు వచ్చేలా చూడాలన్నారు. వందరోజుల పని పూర్తయిన వారికి సంబంధించి ఎంపీడీవోలు, ఏపీవోలు ప్రతివారం ప్రతి మండలం నుంచి 50 కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసుకునేలా ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతివారం 250 పనులు పూర్తి చేయాలని, మండలాల వారిగా లక్ష్యాలను నిర్దేశించి పనులు చేపట్టాలన్నారు. బీటీ రోడ్లకు సంబంధించి పెండింగ్ ఉన్న 9 రోడ్లను ఈనెల 16వ తేదీలోపు గ్రౌండింగ్ చేయాలని, వారానికి రెండు పనులు పూర్తి కావాలన్నారు. సీసీ డ్రైన్స్ కి సంబంధించి ప్రతివారం 75 పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మరింత పురోగతి తీసుకురావాలని, జిల్లాలోని వజ్రకరూరు మండలంలో ఇళ్ల నిర్మాణాల పురోగతి వెనుకబడి ఉండడంతో ఆ మండలానికి వెళ్లి అధికారులతో సమీక్ష నిర్వహించి పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడిని ఆదేశించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ లో రాష్ట్రంలోనే అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇన్సిట్యూషనల్ ప్లాంటేషన్ 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జల్ శక్తి అభియాన్ లో జల్ సంచాయ్ – జల్ భాగిదరి అప్డేషన్ పోర్టల్ లో డేటా ఎంట్రీ వివరాలు మరియు నారీశక్తి సే జల్ శక్తికి సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, హౌసింగ్ పిడి శైలజ, ఏపీడి శైలజ, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్ ఎస్ఈలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**అమృత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి :**

అమృత్ ప్రాజెక్టు పథకం కింద జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతపురం కలెక్టర్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అమృత్ ప్రాజెక్టు పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ ప్రాజెక్టు పనులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా మున్సిపాలిటీలలో చేపట్టిన అమృత్ ప్రాజెక్టు పనులకు సంబంధించి వారం రోజుల్లోగా అగ్రిమెంట్లు పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం... కార్యకర్తలకు ధీమా

### – టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగిందని, టీడీపీ సభ్యత్వం కార్యకర్త లకు ధీమా అని పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ అన్నారు. పట్టణంలోని 26 వార్డు లో కౌన్సిలర్ ఎం ఎన్ ఫయాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం టీడీపీ సభ్యత్వ కార్యక్రమం చురుగ్గా చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాల్గొని సభ్యత్వం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ లు కొండంత భరోసా కల్పిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. 100 రూపాయల రుసుముతో ఐదు లక్షల రూపా యల బీమా సౌకర్యం కల్పించడం గొప్ప విషయం అన్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే టిడిపి పార్టీ శ్రేణులకు కొండంత అండగా నిలబడేందుకు బీమా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షలు సభ్యత్వాలు నమోదయాయని పేర్కొ న్నారు. గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీరమైపోయాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు మైను, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో.. అబుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయలేదు

- వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం పై మైనార్టీ నాయకుల ఆగ్రహం
- ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో టవర్ క్లాక్ వద్ద విగ్రహం పునఃప్రతిష్టాపన
- ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞలు తెలిపిన మైనార్టీ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో రెండేళ్ల పాటు మౌలానా అబుల్ కలాం విగ్రహాన్ని పునఃప్రతిష్టాపన చేయలేకపోయారని మైనార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రత్న, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ మోద్దీన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టిడిపి మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, ఇతర మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద తాజాగా ఏర్పాటు చేసిన అబుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌస్ మోద్దిన్, ఫిరోజ్ అహ్మద్, తాజుద్దీన్ లతో పాటు ఇతర మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణలో భాగంగా రఘువీరా టవర్స్ వద్ద ఉన్న అబుల్ కలాం ఆజాద్ విగ్రహాన్ని తొలగించారన్నారు. అయితే పనులు పూర్తైనా.. విగ్రహం ఏర్పాటు చేయకుండా రెండేళ్ల పాటు తాత్సారం చేశారని మండిపడ్డారు. దీని వలన మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని జరుపుకోలేకపోయామన్నారు. ఈ విషయాన్ని తాము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారన్నారు. టవర్ క్లాక్ వద్ద ఈ విగ్రహాన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసి.. ఇవాళ అబుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించుకునేలా చేశారన్నారు. అందుకే ఎమ్మెల్యే దగ్గుపాటికి మైనార్టీలంతా ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. దేశానికి ఎన్నో సేవలందించిన మహానీయుని విగ్రహ ఏర్పాటులో వైసీపీ ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం చేశారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వలన రెండేళ్ల తర్వాత అబుల్ కలాం జయంతి రోజున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించుకునే అవకాశం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరుపూటి రమణ, మైనార్టీ నాయకులు, ఇస్మాయిల్, పూల భాష, ఐఎంఎం భాష, టిడిపి నాయకులు మూస్తాక్, డిష్ ప్రకాష్, ఈడిగ నాగభూషణం, మణికంఠ బాబు, ఓంకా రెడ్డి, సరిపూటి శ్రీకాంత్, గుడిపూటి వెంకటేష్, మత పెద్దలు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తిని అవమానిస్తే ఊరుకునేది లేదు

- జిలాన్‌బాషా..బహిరంగ క్షమాపణ చెప్పాలిందే - రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** కుల వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నాయీబ్రాహ్మణులను తమ స్వార్థ రాజకీయాల కోసం అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదని నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు (డిష్ శీన) హెచ్చరించారు. సోమవారం జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిష్ శీన మాట్లాడుతూ.. కడప తెలుగుదేశం పార్టీకి చెందిన జిలాన్‌బాషా పత్రికా సమావేశంలో అధికార మదం, తల పొగరుతో రాజకీయ విమర్శలకు సంబంధం లేని నాయీబ్రాహ్మణ కులాన్ని లాగుతూ బహిరంగంగా నాయీబ్రాహ్మణ కులాన్ని, పవిత్రంగా భావించే కుల వృత్తిని అవమానకరంగా మాట్లాడారన్నారు. దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణ కులాన్ని కింఛపరిచే మాటలను బహిరంగంగా నిషేదిస్తూ.. జీవో నెం.50 తీసుకొచ్చి గౌరవించిందన్నారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో బీసీలకు రక్షణ చట్టం తెస్తామని, బీసీలను అవమానిస్తే అట్రాసిటీ చట్టంతో శిక్షిస్తామని హామీనిచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ రక్షణ చట్టం తేకపోగా, అదే పార్టీకి చెందిన నాయకులు బహిరంగంగా కించపరుస్తున్నారని, ఇదేనా బీసీలకు, బీసీ నాయకులకు మీరిచ్చే రక్షణ.. అని ప్రశ్నించారు.




ఇలాంటి వ్యాఖ్యలు చేసిన జిలాన్ బాషాను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే టీడీపీలో ఉన్న నాయీబ్రాహ్మణులందరూ స్పందించి కులాన్ని దూషించిన వ్యక్తిని బహిష్కరించేందుకు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. జిలాన్‌బాషా కూడా వెంటనే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నాయీబ్రాహ్మణులందరూ ఏకమై ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు రామాంజి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై అర్జీల స్వీకరణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం తహశీల్దార్ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఎంపీడీవో దివాకర్ హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు భూ సమస్యలు, సర్వే హద్దులు, వివిధ సర్టిఫికెట్లు, కోసం ఆర్జీలు అందచేశారు. తాము కొన్ని నెలలు, రోజులుగా కార్యాలయం చుట్టు తిరుగుతున్నా మా పనులు జరగడం లేదని అధికారులతో వాపోయారు. మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు కూడా వివిధ వాఖల పనులను కూడా మాకు అప్పగించడంతో పనిభారం, ఒత్తిడికి గురౌతున్నామని, మా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తహశీల్దార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దొంగ పట్టాలతో మా ఇళ్ల స్థలాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నారు.. న్యాయం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రెవిన్యూ అధికారులు నిబంధనల ప్రకారం తమకు పట్టాలు మంజూరు చేశారని... ఈ స్థలాల్లో గుడిసెలు వేసుకున్నామని... అయితే కొందరు దొంగ పట్టాలు సృష్టించి ఆ స్థలాలను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని...తమకు న్యాయం చేయాలని బాధితులు కిష్ట.రజనీ,ఎన్.సుదాకర్, ఎస్తేరమ్మ, శ్రీదేవి, నాగలక్ష్మి, శోభారాణి, వెంకట్,రామసుబ్బయ్య తదితరులు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్పీకి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రూరల్ మండలం కక్కలపల్లి గ్రామంలో సర్వే నెం. 247-2ఏ,2బిలోని 2.12 సెంట్ల స్థలంలో 94 మందికి ఇళ్లా పట్టాలు 2011 అప్పటి తహశీల్దార్ పట్టాలు మంజూరు చేశారన్నారు. అయితే ఈ స్థలంలో పెద్ద పెద్ద రాళ్లు,చెట్లు ఉండటంతో వాటిని తొలగించడానికి, 6 సంవత్సరాలు పట్టిందని, నేటికి మా కాలనీకి వసతి, కరెంట్, కష్టాలు ఉన్నాయన్నారు.అయితే మాకు ఆర్డీటితో పక్కా గృహాలు నిర్మిస్తామని మాల సంఘం నాయకుడు నాగరాజు చెప్పడంతో అతనికి పట్టాలు ఇచ్చామని, అయితే ఆయన అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. అయితే 2021 మాకు పట్టాలు ఇచ్చిన భూమిలో పాంచజౌన్య స్వామి, సోమశేఖర్‌లు దొంగ పట్టాలు సృష్టించారని, రెవిన్యూ అధికారులు కూడా వాటిని విచారణ చేసి దొంగ పట్టాలని రద్దు చేశారన్నారు. ఈ స్థలం జిల్లా కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇక్కడ స్థలాలకు లక్షల ధరలు ఉండటంతో కొందరు నిరుపేదలు ఇళ్లు కట్టుకోలేదన్న కారణంతో పొంచజన్యస్వామి 20 మంది పేదల గుడిసెలను జెసిబిలతో కుల్చి ,ఒరిజినల్ పట్టాలు పొందిన మా భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# డిసివో కార్యాలయంలో ఐదేళ్లకు పైగా పనిచేస్తున్న ఉద్యోగులందరిని బదిలీ చేయాలి

**-కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక నాయకుల విజ్ఞప్తి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఉమ్మడి అనంతపురము జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల కన్వీనర్ (డిసివో) కార్యాలయంలో ఐదేళ్లకు పైగా పనిచేస్తున్న రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్, టైమ్ స్కేమ్ ఉద్యోగులందరిని బదిలీ చేయాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిషార వేదికలో ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, జిల్లా నాయకులు రాజశేఖర్‌లు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిని బదిలీ చేస్తున్నారు తప్ప.... డిసివో కార్యాలయంలో ఐదేళ్లు, ఆరేళ్లుగా పనిచేస్తున్నా ఉద్యోగులను ఎందుకు బదిలీ చేయడం లేదో అర్థం కావడం లేదన్నారు. గత ఏడాది గురుకుల పాఠశాలల్లో సీట్ల భర్తీ వివాదస్పదం, మెరిట్ జాబితా తప్పుల తడక నమోదు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా చేయలేదని డిసివో ఉద్యోగులపై విమర్శలు ఉన్నాయన్నారు. తక్షణమే వారంరదిని బదిలీ చేయాలని గురుకుల పాఠశాలల పనిచేసే ఉద్యోగులను నియమించాలని జిల్లా అధికారులను వారు కోరారు.



# సోలార్ పవర్ ప్యానల్ పరిశీలన



కదిరి, మేజర్ న్యూస్ : పీఎం సూర్య ఘర్ ముఫ్త్ యోజన పథకం లో భాగంగా సోమవారం పట్టణం లో నివాసముంటున్న డాక్టర్ తో టం శెట్టి శ్రీనివాసులు 5 వాట్స్ సోలార్ పవర్ అమర్చుకోవడం జరిగింది. విద్యుత్ ఏఈ శ్రీనివాస్ నాయక్,లిఖిత్ సోలార్ ప్యానెల్స్ పరిశీలించి ఇన్పెక్షన్ చేయడం జరిగింది. అలాగే నెట్ మీటర్ బిగించారు. అలాగే సోలార్ వినియోగదారులు డాక్టర్ శ్రీనివాసులు అంగీకార పత్రం అందజేసినట్లు తెలిపారు. పట్టణ ఏఈ మాట్లాడుతూ సోలార్ పవర్ వాడకం వలన విద్యుత్ చార్జ్ 90 శాతం తగ్గిపోతాయని, అలాగే 78000/- సబ్సిడీ వస్తుంది అని దీనిని పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే మిగులు విద్యుత్ ప్రభుత్వానికి అమ్మి ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ శ్రీనివాస్ నాయక్, లిఖిత్ కుమార్, లైన్ మన్ భాస్కర్, సోలార్ ప్రతినిధులు ఎల్ ఎస్ అల్లాబకాశ్,షాబాజ్ ఖాన్ ఉన్నారు.

# అహుడా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వరుణ్‌కు శుభాకాంక్షలు

**-జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్.**



మడకశిర ,మేజర్ న్యూస్: అనంతపురం , హిందూపురం అర్బన్ డెవలపమెంట్ అథారిటీ చైర్మన్ గా జనసేనా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరుణ్ ఎంపిక పట్ల నియోజక వర్గ జనసేన సైనికులు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత నామినేటెడ్ పోస్టులు భర్తీలో అనంతపురం జనసేనా పార్టీ అధ్యక్షులు వరుణ్ కు అహుడా చైర్మన్ గా అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు మండల జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అహుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వరుణ్ కు జనసేన పట్టణ అధ్యక్షుడు యశ్వంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# వారంలో నాలుగు రోజులు గ్రామ సభలు నిర్వహించాలి: కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వారంలో నాలుగు రోజులు గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి 253 అర్జీలను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,జ జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పుట్టపర్తి ఆర్డిఒ సువర్ణ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల అమలుపై, స్వర్ణాంధ్ర 2047 అమలుపై ప్రణాళికలు ఏ విధంగా అమలు చేస్తున్నారో వాటి నివేదికలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. హెచ్ఓడీ లు మీ శాఖలపై మీకు పట్టు కలిగే ఉండా లన్నారు. ప్రతి శాఖలో పీఎంయు ను నియమించడం జరిగిందని, అతని ద్వారా పిజిఆర్ఎస్ వినతలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.రెవెన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు, డిపిఓ, ఉపాధి పనులు, తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను



పరిశీలించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పరిష్కరించలేని ఫిర్యాదులకు సంబంధించి ఏ కారణం చేత పరిష్కారం కాలేదు అన్న విషయం అర్జీదారునికి స్పష్టంగా తెలియచేయా లన్నారు, అవసరమైతే అర్జీదారులతో ఫోన్ ద్వారా మాట్లాడి అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా ఒకటికి, రెండుసార్లు చదివి అర్థం చేసుకోవాలని, కిందిస్థాయి సిబ్బందికి అప్పగించి ఏదో ఒక సమాధానం ఇస్తే మళ్లీ రీ ఓపెన్ అయితాయని దానికి సంబంధిత అధికారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు కోర్టు కేసులపై కౌంటర్ ఫైల్స్ దాఖలు చేయాలన్నారు. మండల కార్యాలయాలలో సివిల్ కేసులు పంచాయతీలు పెట్టకూడదని తాహసిల్దారులను హెచ్చరించారు. ప్రతి సోమవారం ఉదయం పూట నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో తప్పకుండా మండలాల తాహసిల్దార్లు పాల్గొనాలని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రతి ఒక్క హెచ్ఓడి కచ్చితంగా హాజరుకావాలన్నారు. ఈ మాసపు చివరి వారంలో ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని,అందుకు మీ శాఖ పరిధిలో నిర్దేశించిన లక్ష్యాలపై సమగ్ర నివేదికలు సిపిఓ కు అందజేసినచో అన్ని నివేదికలు ఆయన పరిశీలించి సమగ్ర రిపోర్టు నాకు అందజేయడం జరుగుతుందని తెలిపారు వారంలో నాలుగు రోజులు మాత్రమే గ్రామ సభలు నిర్వహించి మండల టీం బాధ్యతగా పనిచేయాలని హెచ్చరిం చారు. త్వరలో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో హిందూపురంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో పరిశీలించి నివేదికలు సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



## టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామిదాస్‌కు సన్మానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మైనారిటీ సంక్షేమ, జాతీయ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్‌ను మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ , మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్, గుంటూరు ఎమ్మెల్యే నసీర్‌లు శాలువా కప్పి మెమెంటో అందచేసి సన్మానించారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మేజర్ న్యూస్:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను సోమ వారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి సన్మాని చారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ప్రతిమను ఆయనకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అందజేశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యునిగా నియమించినందుకు ఎమ్మెస్ రాజు మంత్రి లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం మంత్రి లోకేష్ టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులుగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## గోకులం షెడ్ నిర్మాణానికి ఎంపీడీవో భూమిపూజ

కదిరి రూరల్ ,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో రైతులకు పశువుల సంరక్షణ కోసం రాయితీతో గోకులం షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుంది. అందులో భాగంగానే సోమవారం కదిరి రూరల్ మండలంలోని కే.కుంట్ల పల్లి గ్రామ పంచాయతీ లోని అలంపూర్ సమీపంలో రైతు సుదర్శన్ రెడ్డి కి గోకులం షెడ్డు మంజూరు కాగా, షెడ్ నిర్మాణానికి ఎంపీడీవో పోలప్ప ఆధ్వర్యంలో మార్కింగ్ తో పాటు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని, పాడి పశువులకు అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో షెడ్లను మంజూరు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం సూచించిన మేరకు షెడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని రైతు సుదర్శన్ రెడ్డి కి ఎంపీడీవో సూచిం చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా భారతరత్న డా.జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం

### - నివాళులర్పించిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ డా.వినోద్‌కుమార్

### - పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, మైనారిటీలు, అధికారులు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారతరత్న డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతోత్సవం,జాతీయ విద్య, మైనారిటీ సంక్షేమ దినోత్సవం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక టవర్ క్లాక్ వద్ద ఉన్న ఆజాద్ విగ్రహానికి అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మీనారా యణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వాసిమ్, నగర డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య,మైనార్టీ నాయకులు, మత పెద్దలు పుష్ప మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఏడి రాముసుబ్బారెడ్డి అధ్యక్షతన అబుల్ కలామ్ జయంతోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మైనార్టీలకు ప్రభుత్వం నుండి అందించే అన్ని సంక్షేమ పథకాలు, ఉర్దూ స్కూల్స్, మైనార్టీ వెల్ఫేర్ సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ, జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం ట్యూషన్ ఫీజును 4996 మందికి రూ. 4 కోట్ల 79 లక్షలు ఇవ్వడం జరిగిందని, ట్యూషన్ ఫీజ్ రియింబర్స్మెంట్4014 మందికి రూ.2.77 కోట్లు, విదేశీ విద్య ఒక్కరికి రూ.





26.16 లక్ష లు, పాస్టర్లకు గౌరవ వేతనం 235 మందికి రూ.1.41 కోట్లు, ఇమామ్ ,మౌజాన్స్ 298 మందికి రూ. 5.36 కోట్లు, ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం 24 మందికి అనంతపురం, తాడిపత్రి, గుంతకల్, నార్పల వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొట్టమొదటిగా విద్యాశాఖ మంత్రిగా పనిచేసే ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని, వారి స్ఫూర్తితో మన మైనార్టీ విద్యార్థులకు ప్రోత్సహిస్తూ, అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరుగుతున్నదని, తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. డాక్టర్ జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవ జాతీయ విద్యా దినోత్సవం శుభాకాంక్షలు ఇలా ఒకేరోజు జన్మదినోత్సవం, విద్యా దినోత్సవం జరుపుకోవడం తద్వారా ఆయన ఎంత గొప్ప వారు అందరూ గ్రహించాలన్నారు. ఆ అనంతరం ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయులు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, వివిధ మైనార్టీ సంఘ సంస్థల నాయకులు, మత పెద్దలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో వచ్చే ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం - ఎస్పీ

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల 'ప్రజా వేదికలో' వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమ వారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహిం చారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి వచ్చిన 50 అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు, వికలాంగులు వద్దకే ఎస్పీ వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 50 ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం జరిగే 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో




విచారణ జరిపి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్ బిసిఐ శ్రీనివాసులు, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని చిరుత మృతి

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణ పరిధిలోని మధుగిరి ప్రధాన రహదారిలో సోమవారం ఉదయం గుర్తుతెలియని వాహ నం ఢీకొనడం తో చిరుత అక్కడికక్కడే మరణించింది.ఈ విషయం తెలుసుకున్న అటవీ అధికారులు అక్కడికి చేరుకొని చిరుత మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహిం చి, అటవీ అధికారుల ఖననం చేశారు.



# శివనామస్మరణతో మారుమోగిన దేవాలయం

## - ఘనంగా కార్తీక పూజలు - కార్తీక పూజలో పాల్గొన్న జెసి







**తాడిపత్రి మేజర్ న్యూస్:** కార్తీక మహోత్సవ పూజలు సోమవారం తాడిపత్రి పట్టణ దేవాలయాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కార్తీక రెండో సోమవారం పురస్కరించుకొని పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం నందు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తెల్లవారు జాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తిశ్రద్ధలతో శివపార్వతులను దర్శించుకున్నారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో పరమేశ్వరుని ప్రార్థిస్తూ కార్తీక దీపాల ను వెలిగించారు.అర్చకులు పరమశివునికి పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపారు. శివపార్వతులను ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల శివనామ స్మరణతో మారు మోగింది.ఆలయాకమిటి సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబందులు ఎదుర్కొకూడా అన్ని ఏర్పాట్లు చేశారు.

### కార్తీక పూజలో పాల్గొన్న జెసి

కార్తీక రెండో సోమవారం పురస్కరించుకుని నిర్వహిస్తున్న పూజల్లో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శివపార్వతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం అష్టోత్తర కలశ అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, పలువురు టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ బడ్జెట్ కాదు... కోతల బడ్జెట్..

## - రైతులు, యువతను దగా చేసిన చంద్రబాబు - వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. ఇది కోతల బడ్జెట్ అని అభివర్ణించారు. బడ్జెట్‌లో అంకెల గారడీ తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బడ్జెట్ సందర్భంగా ప్రజలకు 'సూపర్ మోసం' చేసిందన్నారు. మేనిఫెస్టోలో ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని విమర్శించారు. వాస్తవానికి రూ.10 వేల కోట్లకు పైగా నిధులు అవసరం అవుతుంటే రూ.4500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసి రైతాంగాన్ని మోసం చేశారని తెలిపారు. ఇక ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిగా ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో నిరుద్యోగులకు పంగనామాలు పెట్టారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి పథకం కింద 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో ఈ పథకం ఆచూకీ కనిపించలేదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో బడికి వెళ్లే ప్రతి పిల్లాడికి రూ.15 వేలు ఇస్తామన్నారని, కానీ బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి కేవలం రూ.2491 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వాస్తవానికి తల్లికి వందనం పథకానికి రూ.10 వేల కోట్లకు పైగా నిధులు అవసరం అవుతాయన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్న హామీ కూడా అటకెక్కిందని, కేవలం బడ్జెట్‌లో ప్రకటనకు మాత్రమే పరిమితం అయ్యారన్నారు. వైఎస్ జగన్ హయాంలో అన్ని రంగాలకు ప్రోత్సహం అందితే.. ఈ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మోసం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది బడ్జెట్ పత్రం కాదని, చంద్రబాబు ప్రశంసా పత్రమని తెలిపారు. ఆత్మస్తుతి.. పరనిందలా బడ్జెట్ ప్రసంగాలు సాగాయని పేర్కొన్నారు. చంద్రబాబును కీర్తించడం, గత ప్రభుత్వాన్ని విమర్శించడంపైనే దృష్టిపెట్టారని.. ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.

# ఆంధ్రలో కులగణనను తక్షణమే చేపట్టాలి - సిపిఐ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ, బీహార్ తరహాలో ఆంధ్రప్రదేశ్ లో కూడా తక్షణమే కుల గణన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధి చాటు కోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం జిల్లా కార్యదర్శి సి. జాఫర్ అధ్యక్షతన సిపిఐ కార్యాలయంలో కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. సమావేశానికి జగదీష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2027లో దేశ వ్యాప్తంగా పార్లమెంటు,అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతున్న క్రమంలో ఎపి లో కుల గణన చేపట్టడంతో దళితులకు వెనకబడిన వర్గాలకు ఎక్కడెక్కడి ఏఏ స్థానాలలో ఎన్ని నియోజకవర్గాలు రిజర్వేషన్ చేయాలో స్పష్టత వస్తుందని జగదీష్ పేర్కొన్నారు. అదే విధంగా ఆయా కులాల ప్రజలకు ఏఏ ప్రభుత్వ పథకాలు అందించాలనే విషయం పాలకులకు స్పష్టంగా తెలుస్తుందన్నారు. వీటితో పాటు కులాల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల సంఖ్యను పెంచడం లేదా తక్కువ జనాభా ఉంటే తగ్గించడం లాంటి విషయాలలో కూడా రాజకీయ పార్టీలకు అవగాహణ వస్తుందని జగదీష్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరికి సమగ్ర, సమాన అవకాశాలు కల్పించబడుతాయని అభివృద్ధి ఫలాలను కులాల జనాభా ఆధారంగా పంపిణి చేయడానికి ప్రభుత్వానికి స్పష్టత వస్తుందని కావున కుల గణన చేపట్టడానికి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి బిసి, దళిత , మైనార్టీ కుల సంఘాలను కలుపుకొని సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు జరపాలని పార్టీ శ్రేణులకు జగదీష్ సూచనలు చేశారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు పి. నారాయణస్వామి, సి. మల్లికార్జున ఇతర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అబుల్ కలాం ఆజాద్ జయంతి

**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అబుల్ కలాం అజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు డాక్టర్. ఇస్మాయిల్ ఆజాద్ బహుమతులను ఉపాధ్యాయుడు తాహిర్ అలి ద్వారా అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కృష్ణా నాయక్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథరెడ్డి, , ముంతాజ్ అలి, గంగాధర, చిన్నప్పయ్య హరి,పాపారాయుడు, రాణి పాల్గొన్నారు.



# మైనార్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

## హాజరైన మైనార్టీ ఉద్యోగులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మౌలానా అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన మైనార్టీ ఉద్యోగులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగరంలోని టవర్ క్లాక్ వద్ద ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి, పుట్టపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యా ప్రదాతగా దేశంలోనే విద్యాసంస్కరణలను తీసుకువచ్చి విద్యలో దేశ ప్రజలు అత్యున్నత స్థాయికి చేరేలా ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన ఆనాడు తీసుకువచ్చిన సంస్కరణలు నేటి విద్యా ప్రమాణాలకు ప్రధాన భూమికలని కొనియాడారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన జయంతి వేడుకలను మైనార్టీ దినోత్సవం గా నిర్వహించుకోవడం గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఉద్యోగులు ఫక్రుద్దీన్, శేక్షా వలి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు, పేదల సంక్షేమ బడ్జెట్ : ఎమ్మెల్యే



**శింగనమల,మేజర్ న్యూస్ :** రాష్ట్ర 2024-25 వార్షిక బడ్జెట్ రైతు, పేదల సంక్షేమ బడ్జెట్ అని శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.సోమవారం అసెంబ్లీ సమావేశాలకు సహచర శాసనసభ్యులతో కలిసి అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రావణిశ్రీ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు మెచ్చుకునేలా ఉందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టి వేస్తే, కూటమి ప్రభుత్వం తిరిగి అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఇప్పటికే 4,500 కోట్ల రూపాయలతో గ్రామాల్లో సీసీ రోడ్లు వేయడం జరుగుతోందన్నారు. అన్ని వర్గాలు ఈ బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి కేశవ్, యం.పి. దగ్గుబాటి పురందేశ్వరి లకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలి..



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం పుట్లూరు మండల తహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వి.టి.రామాంజి, ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్ లు మాట్లాడుతూ 2024 సంవత్సరం ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించారు. అదే విధంగా గతంలో కూడా గత ప్రభుత్వ విధానాల వల్ల మన రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబం పై సుమారు రూ.2,45,000ల రుణం ఉన్నది ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితులు మరో పక్క కోస్తా తీరం ప్రాంత జిల్లాలో భారీగా వర్షాలు వరదలు ముంచెత్తాయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఖరీఫ్ సీజన్లో సుమారు 12 లక్షల ఎకరాల్లో రైతాంగం పంటలు వేయలేకపోయారని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ముగిసి రబి సీజన్ ప్రారంభమై రైతులు పెట్టుబడి కోసం ఎదురుచూస్తున్న దశలో మీరు ప్రకటించిన ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సాయం ఇచ్చి ఆదుకోవలన్నారు. పుట్లూరు మండల తహసిల్దార్ ను డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు బి చిన్న కృష్ణుడు, జిల్లా నాయకుడు ఎన్ గోపాలకృష్ణ, రైతు సంఘం మండల నాయకులు టి.బాలగుర్రయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చిన్న కులయప్ప, మండల నాయకులు పెద్దబాల నరసింహుడు, నాగయ్య, అంకిరెడ్డి, అంజనప్ప, ఓబుల్ రెడ్డి, పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ సమానమైన శాస్త్రీయమైన విద్యను అందించాలి

### విద్యార్థి ఉద్యమ పోరు బావుటనెగరేద్దాం - పీడీఎస్‌యూ ప్రసాద్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని విద్యార్థులందరికీ సమానంగా శాస్త్రీయంగా చదువులు అందించాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. విప్లవ విద్యార్థి అమరవీరుల సభను ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కణేకల్ మండలం మోడల్ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల అమరవీరుల సభ సోమవారం నిర్వహిచారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ, దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థులందరికీ అసమానతలు లేని సమానమైన శాస్త్రీయమైన విద్య అందించాలని అన్నారు. నా ఉద్యమంలో అసువులు బాసిన విద్యార్థి అమర వీరులను జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాల, రంగవల్లి, స్నేహాలత, విద్యార్థి అమరవీరుల యొక్క ఆశయాలను నేటి విద్యార్థుల్లోకం భుజాలపైన వేసుకొని సాధించే దిశగా పోరాట బావుట ఎగురవేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసి విద్యార్థులకు నాణ్యమైనటువంటి




విద్యను అందించడంలో విఫలమవుతున్నారన్నారు .కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి జాతీయ స్థూల ఉత్పత్తిలో 6% కేంద్ర బడ్జెట్ లో 10 శాతం రాష్ట్ర బడ్జెట్ లో 30శాతం ఇవ్వాలని విద్యారంగానికి కేటాయించాలని ఉంది కానీ విద్యారంగంను పూర్తిగా విస్మరించింది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవతా విలువలు కలిగిన విద్యను అందించాలని ఆలోచన చేయకుండా విద్యను కాషాయికరణం చేయడానికి పూనుకుంది అని అన్నారు కాబట్టి ప్రభుత్వాల యొక్క విద్య వ్యతిరేక ఆలోచనలను తీపికొడుతూ విప్లవ విద్యార్థి అమరవీరుల ఆశయాల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు బాబా ఫకృద్దీన్, కార్యదర్శి మహీంద్రా, గంగరాజు, ఆనంద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సత్కార మహాసభ మహెూత్సవానికి వేలాదిగా తరలిరండి

### మాదిగ మేలుకో... నిప్పులాంటి నిజం తెలుసుకో

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేసిన వీరుడు ధీరుడు. ఎస్సి వర్గీకరణ విజేత మాదిగల ఆత్మగౌరవం మాదిగల జాతిపిత మాదిగల మహాత్ముడు, కలియుగ నవయుగ అంబేద్కర్ అంబేద్కర్ బాటలో నడుస్తూ మాదిగ జాతిని నడిపిస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్ జె ప్రకాష్ మాదిగ ఈ నెల 15న మన అనంతపురం జిల్లాకు విచ్చేయుచున్న శుభ సందర్భంగా విశేష జనసంద్రంలో కని, విని, ఎరగని రీతిలో స్వాగతం పలుకుదాం, ఘన సత్కారం చేద్దామని, రండి తరలి రండి అంటూ ఎమ్మార్పీఎస్ అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ తెలిపారు. కదం తొక్కి కలసి రండి మాదిగ దండోరా ఉద్యమానికి ఊపిరి పోసిన పురిటి గడ్డ, మన అనంతపురం జిల్లా ఉద్యమ పోరుబాటలో ప్రాణత్యాగం చేసిన కుటుంబాలను చేసుకుని, ఈ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వారికి, జాతికి అంకితం చేస్తూ అనంతపురం



జిల్లాకు మొట్టమొదటిసారిగా విచ్చేయుచున్న శుభ సందర్భంగా సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ కేసుఫైల్ నంబరు (5586) 2010 వేసిన ఏ ఏకైక వ్యక్తి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ, సుప్రీంకోర్టు లాయర్ గుడిమల్లం గిరిధర్ మాదిగ, సుప్రీంకోర్టు ధర్మాసనం ద్వారా వచ్చిన తీర్పు ఆధారాలతోసహా నిజమైన ఉద్యమ నాయకుడు, నవయుగ కలియుగ అంబేద్కర్, మాదిగ జాతి సూత్రధారి సుప్రీంకోర్టులో కేసు ఫైల్ చేసిన ఏకైక నిజమైన వ్యక్తి ఎస్సీ వర్గీకరణకు దిశ, దశ నిర్దేశించిన మహనీయులు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ అని అన్నారు. మన ముందుకు సుప్రీంకోర్టు ఆధారాలతో తీసుకొస్తున్న శుభ సందర్భంగా, అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాలోని మాదిగ ప్రజలు మహిళలు, మాదిగ ప్రజాసంఘాల నాయకులు మాదిగ విద్యార్థినీ విద్యార్థులు, నాయకులు వేలాదిగా తరలివచ్చి అపూర్వ స్వాగతం పలుకుతూ సత్కార మహెూత్సవ మహాసభలను విజయవంతం చేయాలని, మాదిగ అన్ని ప్రజా సంఘాల ఐక్యవేదిక తరపున బిజెపి టైగర్ వన్నూరుస్వామి మాదిగ తెలిపారు.



## శ్రీవారి సిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం

### రెండవరోజు ఘనంగా గాయత్రి హెూమం, భగవతి పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ వరసిద్ధి వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజైన సోమవారం భక్తులు, దంపతులు పాల్గొని వేద పండితులచే పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలన్నీ మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరు న్మోహన్ తంత్రి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయిఆదివారం రాత్రి ప్రతిష్టలో భాగంగా భక్తుల నడుమ వినాయకుని పలికి సేవ పురవీధుల గుండా మేళతాళాలతో ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 7 గంటలకుమహాగణపతి హెూమం, మృత్యుంజయ హెూమం, లక్ష్మీ వినాయక హెూమం, మహా సుదర్శన హెూమం, నిర్వహించారు. సాయంత్రం గాయత్రి హెూమం, భగవతి పూజ దీపారాధన దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనగా వేద పండితులు పూజా కార్యక్రమలు నిర్వహించారు. అలాగే మంగళవారం ఉదయం ఏడు గంటలకు 108 కొబ్బరికాయల హెూమం( కర్మ విమోచన పూజ) పదిగంటలకు సరస్వతి పూజ (విద్యార్థులకు) నాలుగు గంటలకు శత్రు దోష నివారణ పూజా (కాళీ పూజ) దీపారాధన కార్యక్రమాలు ఉంటాయని పురోహితులు తెలిపారు. 1 కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి హెూమాలను తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద అందించారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగాణమంతా కిటకిటలాడింది. పూజా కార్యక్రమాలతో బెలుగుప్ప గ్రామం నందు పండగ వాతావరణం నెలకొంది.

## బూదవర్తి పాఠశాలలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదవర్తి ప్రాథమిక పాఠ శాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముందు గా పాఠశాల విద్యార్థుల తో కలిసి ఉపాధ్యాయులు చిత్రపటానికి నివాళు లర్పించి అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ యువకుడిగా, ఆజాద్ ఉర్దూలో కవిత్వం, అలాగే మతం మరియు తత్వశాస్త్రంపై గ్రంథాలను రచించాడన్నారు. ఆజాద్ జర్నలిస్ట్‌గా పని చేయడం ద్వారా, బ్రిటీష్ రాజ్‌ను విమర్శించే రచనలను ప్రచురించడం మరియు భారత జాతీయవాదానికి కారణాలను సమర్థించడం ద్వారా ప్రముఖంగా ఎదిగాడన్నారు. ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమానికి నాయకుడయ్యాడని, ఆ సమయంలో అతను భారతదేశ నాయకుడు మహాత్మా గాంధీతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకున్నాడ న్నారు. భారతదేశ స్వాతంత్ర్య అనంతరం ఆయన మొదటి విద్యా మంత్రి గా కూడా పని చేశారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న ఉపాధ్యాయులు చన్న బసయ్య, రామస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయండి

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని ముద్దలాపురం గ్రామ సమీపంలో ఉన్న కామ్రేడ్ లక్ష్మిదేవమ్మ కాలనీ అఖిల భారత వ్యవసాయ కూలీ సంఘం ఆధ్వర్యంలో దాదాపు తొమ్మిది సంవత్సరాలు కిందట సర్వే నెంబర్ 149లో 2015 డిసెంబర్ 24వ తేదీన ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గతంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం కూడా అర్హులైన వారికి పట్టాలు ఇస్తామని కూడా చెప్పి కాలయాపన చేసింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారినా పట్టాలు మాత్రం ఇవ్వలేదు. కనీసం ఇప్పుడైనా రెవిన్యూ అధికారులు గుడిసెలున్న స్థలాల్లోకి వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులైన వారికి పట్టాలు మంజూరు చేయవలెనని సోమవారం రోజున ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్



కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఆ తర్వాత డీటీ సూర్య ప్రతాప్ యాదవ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఈ రాయుడు, మండల అధ్యక్షులు సంజప్ప, మండల కార్యదర్శి రాజేష్ మరియు ప్రజలు పాల్గొన్నారు.



## మాదిగ ముద్దుబిడ్డ ఆర్‌జె ప్రకాష్ సత్కార సభకు తరలిరండి

### అనంతపురం కేంద్రంగా ఈ నెల 15న సత్కార సభ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పేరుతో షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట సాధనకు పెద్ద ఎత్తున సాగించిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆర్. జె రత్నాకర్ మాదిగ సత్కార సభకు జిల్లావ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద సత్కార సభకు సంబంధించి కరపత్రాలను ఎమ్మార్పీఎస్ ప్రతినిధులతో కలిసి ఎం. రాజు విడుదల చేశారు. అనంతపురం జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల నవంబర్ 15న ( శుక్రవారం ) సత్కార సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సన్మాన గ్రహీత ఆర్ జె ప్రకాష్ మాదిగ తో ఆటో కృపాకర్ మాదిగ, గిరిధర్ మాదిగ హాజరవుతున్నట్లు గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకే ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవలే వెలువరించిన తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు దండోరా ప్రజాస్వామ్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మాదిగ ఉద్యోగులు, విద్యావంతులు, ఎమ్మార్పీఎస్ కృపాకర్ మాదిగ వర్గం, ఆర్ జె ప్రకాష్ మాదిగ వర్గం, ఆర్. ఇ.ఎఫ్, జై భీమ్ సేన, ఏపీ ఎమ్మార్పీఎస్, ఉమ్మడి అనంత జిల్లా మాదిగలు, రాజకీయ పార్టీల్లోని మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి సత్కార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెలిగొండ ఓబయ్య, డివిజన్ అధ్యక్షులు రాయింపల్లి వెంకటేష్, పార్లమెంటు డివిజన్ అధ్యక్షులు రామాంజనేయులు, తాలూకా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల సురేష్, నియోజకవర్గ అధ్యక్షులు మారెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా అన్ని విలువల బడుల నందు ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమాజ కాంతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్ని విలువలు బడుల్లోనూ ప్రముఖ విద్యావేత్త, కవి, భారతదేశ మొదటివిద్యా శాఖమంత్రి స్వర్గీయ మౌలానా అబుల్ కలాంఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానిపై పూలమాలలు ఉంచి నివాళు లు అర్పించిన విద్యార్థులకు ఆయా విలువల బడుల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రముఖ భారత స్వాతంత్ర ఉద్యమకారులు, కవి మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత తొలి విద్యాశాఖ మంత్రిగా పదకొండు సంవత్సరాలు దేశానికి సేవలు అందించి, మనదేశం విద్యా దశను మార్చిన గొప్పవ్యక్తి అంటూ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విలువల బడుల కోఆర్డినేటర్లు రఘువీరా, శ్రీకాంత్, ఆయాగ్రామల విలువల బడుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ అమలుపై
# కార్యాచరణ ప్రకటించాలి..

### స్పందనలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతల వినతి..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ అమలుపై ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇగుదూరు రాజా మాదిగ కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో డీఆర్వోకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇగుదూరు రాజా మాదిగ మాట్లాడుతూ.. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల ఉప వర్గీకరణ న్యాయమైందని, ఆయా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈనెల 11వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణపై స్పష్టమైన ప్రభుత్వ కార్యాచరణ ప్రకటించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భర్తీ చేయాలనుకున్న ఉద్యోగాలలో సుప్రీంకోర్టు తీర్పును ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. వర్గీకరణ అమలు కోసం ప్రభుత్వం వేస్తామన్న కమిటీ నివేదిక వచ్చే వరకు డీఎస్సీ ఉద్యోగాల నియామకాలు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు భర్తీ చేయకుండా ఆపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్ష రాష్ట్ర అభివృద్ధికి
# అద్దం పట్టేలా బడ్జెట్..

### - టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప



**హిందూపురం మేజర్ న్యూస్:** అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు రాష్ట్ర అభివృద్ధికి అద్దం పట్టేలా ఉందని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ వడ్డే అంజన్నప్ప పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టిన మొట్టమొదటి వార్షిక బడ్జెట్లో కేటాయింపులు ప్రధానంగా చూస్తే విద్య ,వైద్య, వ్యవసాయ రంగాలకు మంచి కేటాయింపులు చేశారని, ఆరోగ్య రంగానికి 19 వేల కోట్లు వ్యవసాయ రంగానికి 43,500 కోట్ల కేటాయింపు చేయడం హర్షనీయమని అన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి కోసం 17 వేల కోట్లు కేటాయించడం గ్రామాల అభివృద్ధికి మన కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ సందర్భంగా అర్థమవుతుందని అన్నారు. రోడ్లు, భవనాలకు సంబంధించి దాదాపు పదివేల కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయమని వడ్డే అంజనప్ప అన్నారు.

## మంత్రి సవితకు బీసీ నేతల ధన్యవాదాలు



**హిందూపురం మేజర్ న్యూస్ :** 2024-25 బడ్జెట్ లో బీసీ సంక్షేమ శాఖకు రూ. 39 వేల కోట్లు కేటాయించడంపై బీసీ సామాజిక వర్గం హర్షం వ్యక్తంచేస్తోంది. ఈ మేరకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను బీసీ సంఘ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు అమరావతిలోని వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమెను కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. నిధుల కేటాయింపునకు సహకరించిన సీఎం చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర ఐటీ, మానవరుల శాఖ మంత్రి నారా లోకేశ్ కు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవళ్ల మురళి, టీడీపీ సత్యసాయి జిలా అధ్యక్షులు కుళ్లకుంట వడ్డె అంజనప్ప, వడ్డెర సంఘ జిల్లా అధ్యక్షులు మల్లెల జయరామ్, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి.రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఓర్వలేకే
# ఉషశ్రీ చరణ్ విమర్శలు

**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విమర్శలు గుప్పించారని జనసేన ఇన్చార్జ్ భైరప్రసాద్ అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి హింసిస్తున్నారని, కదిరి నియోజకవర్గం లో అభివృద్ధి లేదని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఇండియా కూటమి నాయకులను విమర్శిస్తే చూస్తూ ఊరుకునే లేదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ను పిచ్చోడిగా చిత్రీకరించిన చరిత్ర మీ ప్రభుత్వానిది అని మండిపడ్డారు. నియోజకవర్గంలో కదిరి- రాయచోటి రోడ్డును ఏళ్ల తరబడి చేస్తుండగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ 5 నెలలోనే పూర్తి చేస్తున్నారని తెలిపారు. అలాగే తలుపుల, యన్పీ కుంట మండలాలకు కందిరీనివా నీటిని అందించిన



ఘనత ఎమ్మెల్యే కందికుంట కే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కబ్జాలకు పాల్పడిన చరిత్ర మీద అంటూ మండిపడ్డారు. కదిరి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. ఇకనైనా మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షురాలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. కార్యక్రమంలో నాయ కులు చిన్నపరెడ్డి, లక్ష్మన్న, రవికుమార్, అంజి బాబు, గంగ రాజు, రాజేంద్రప్రసాద్, రమణా, ప్రతాప్, రాజా, రమణ, శేఖర్,గణేష్, నాయక్, కృష్ణ కాంత్, సాయి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయిలో
# సత్తా చాటిన కదిరి విద్యార్థులు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కర్ణాటక లోని చిక్బలాపూర్ డిస్ట్రిక్ట్ గోరిబింద నూరు ఎస్టి ఆన్స్ స్కూల్ లో నిర్వహించిన 6వ నేషనల్ ఓపెన్ కరాటే చంపించి పోటీల్లో కదిరి విద్యా ర్థులు సత్తా చాటారు. కథస్ విభాగంలో విద్యార్థిని, విద్యా ర్థులు 15 మంది పాల్గొని 8 గోల్డ్ మెడల్స్, 7 సిల్వర్ మోడల్స్ సాధించి విజయభేరి మోగిం చారు. వారిలో అసద్. మిస్వాద, తరుణ్, హానిక, ఫైజా, మానస ,భవ్య, ఇషిత, గోల్డ్ మెడల్ సాధించగా వర్షిత, సాయి కార్తీక్, యశ్వంత్, తేజ వర్ధన్, మోక్షిత్ సాయి, లోక్షిత, ప్రాక్షి ,సిల్వర్ మెడల్ సాధించారు. వీరందరికీ నేషనల్ కరాటే టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనాథ్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను మెడల్ని అందజేయడం జరిగింది. ఈ విజయానికి కారణమైనటువంటి మాస్టర్ అక్బర్ అలీ నీ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ రియాజ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి -సంక్షేమానికి పెద్దపీట

### శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేశారని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి వల్లపు సోమ శేఖర్ పేర్కొన్నారు. సోమవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో విద్యాశాఖకు, జలవనరుల శాఖకు, అన్నదాతలకు, గ్రామీణ అభివృద్ధికి, పట్టణ అభివృద్ధికి, రోడ్ల భవనాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లోనే ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్, అన్నదాత సుఖీభవ, ఇచ్చిన మాట ప్రకారం మొదటి నెలలో వృద్ధాప్య పింఛన్లు పెంచి మాటలు నిలబెట్టుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అభివృద్ధి జరగకుండా సంక్షేమం లేకుండా రాష్ట్ర ప్రజలను దగా చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సమస్యల పరిష్కార
# ప్రజా వేదికకు అధికారులు డుమ్మా!!

### సంతకాలు చేసి చేసి ఆపై మాయమైన అధికారులు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ ) నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి శాఖ అధికారులు హాజరై ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు తప్పని సరిగా హాజరు కావాల్సి ఉంది. అయితే నిబంధనలు విరుద్ధంగా మండలం అధికారులు వ్యవహార శని ఉండడంతో మండల ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఎవరు చూస్తారులే.. ఏమి చేస్తారు లే అన్న వ్యవహార శైలితో నల్లచెరువు అధికారుల తీరు కొనసాగుతోంది.సంతకం చేసి వెళ్తే చాలా ప్రజా సమస్యల పరిష్కారం కు అందుబాటులో ఉండకుంటే సమస్య ను ఎవరికి చెప్పుకోవాలి అనీ గ్రీవెన్స్ కు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుకకు తిరిగి వెళ్తున్నారు. నిబంధనలు మేరకు తాసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, వెలుగు శాఖ, రెవెన్యూ శాఖ మాత్రమే సమయపాలన పాటించి అందుబాటులో ఉన్నారు.

### ఇష్టానుసారం గ్రీవెన్స్ కు హాజరు...!!

తాము ఎప్పుడు వచ్చినా అడిగే వారు ఎవ్వరు అన్నట్లు ఉంది అధికారుల తీరు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు హాజరై అందుబాటులో ఉండాలి. కానీ ఇందుకు విరుద్ధంగా మరో కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహణ ఉంది అనీ అక్కడ కీ వెళ్లి హాజరై సమయపాలన మేరకు అందుబాటులో లేకుండా ఇంటి ముఖం పట్టారు కొందరు అధికారులు. ఇలా ఇష్టం వచ్చిన చోట వెళ్లి కూర్చుంటే ఎలా నని, వీరు తీరు మారదా? అని మండల ప్రజలు చర్చించు కొంటున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ శాఖ, ఐసిడియస్, గృహ నిర్మాణ, ఆర్డబ్ల్యూఎస్, విద్యా శాఖ వారు అందుబాటులో ఉన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల వారు నీటి కొరత సమస్యలు విన్నవించుకోవడానికి వెళ్లగా



సంబందిత అధికారిని అందు బాటులో లేకపోవడంతో వేను తిరిగాం అని వారు వాపోయారు.

### అర్జీ ఎక్కడ ఇవ్వాలి సారూ...

ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు మండల తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారనే ఆశతో ప్రజలు తమ సమస్యలు ను విన్నవించు కోవడానికి కార్యాలయంకు వస్తూ ఉంటారు. కానీ ఇక్కడ ముగ్గురు అధికారులు మినహా ఎవరూ అందుబాటులో లేకపోవడంతో సెల్ ఫోన్ ద్వారా ఎక్కడ సారూ అంటే ఇంకో కార్యాలయంలో ఉన్నామని శాఖ మాట దాటేస్తున్నరని గ్రీవెన్స్ సమయం లో ఏ అధికారులు ఎక్కడ ఉంటారో తెలుసు కోవాలంటే సంబంధిత అధికారులు ఎక్కడ ఉంటారో గమనిక బోర్డు ఏర్పాటు చేయాలని వారు విన్ వించుకుంటున్నారు.

### సంతకాలు ఉన్నాయి .. అధికారులు లేరు

మండల కేంద్రంలో గ్రీవెన్స్ కార్యక్రమం కు పై అధికారుల తీరు , వారి ఆలసత్వం, గైర్హాజరు ఇందుకు నిదర్శనం అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేశారు. మరి వారు అందుబాటులో ఉండవలసిన అవసరం లేదా, జిల్లా కలెక్టర్ అదేశాలు ను పట్టించు కొని వారిపై పర్యవేక్షణ కరువైంది. గ్రీవెన్స్ కు హాజరు కాని ఆ శాఖల అధికారులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
ఈ విషయం పై తాసిల్దార్ ను సంప్రదించగా పై అధికారులు ఆదేశాలు మేరకు ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులు సమయానికి అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. నిబంధన లకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నా , గైహాజరైన వారి పట్ల పై అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తాసిల్దార్ రవికుమార్ తెలిపారు.